# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

# వరంగల్

మంగళవారం ఫిబ్రవరి 25, 2025


## మిర్చి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

### మార్కెట్‌లోని ధరకు అదనంగా రూ.10వేలు చెల్లించాలి

### కేంద్రం ఎగుమతులు, ధరలపై సమీక్షించాలి

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నవతెలంగాణ-నర్సంపేట

మార్కెట్‌లో మిర్చి ధరలకు అధనంగా క్వింటాపై రూ.10వేలు చెల్లించి రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొంటూ మిర్చి ధరలు భారీగా పడిపోతుండగా రైతులు తీవ్ర ఆందోళనకు గురైతున్నారన్నారు. ఈ యేడాది మిర్చి పంటకు సోకిన తెగుళ్ల బారి నుంచి కాపాడుకొనేందుకు రైతులు పెట్టుబడులు పెట్టాల్సి వచ్చిందన్నారు.



తీరా పంటను మార్కెట్‌లోకి విక్రయించడానికి తీసుకరాగా వ్యాపారుల మాయజాలంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పంటలపై మద్దతు ధర చెల్లిస్తామని ఎన్నికల్లో చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా చేతులెత్తేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఎగుమతుల ధరలను సమీక్షించకపోవడం వల్ల దిగుబడులకు ఆశించిన ధర పలకని పరిస్థితి ఉందన్నారు. కోల్డ్ స్టోరేజీలో యేడాది కాలంగా రైతులు మిర్చి దిగుబడులను నిల్వ చేసుకొని ఉన్న ఫలితం లేకండా పోయిందన్నారు. అంతర్జాతీయంగా తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన మిర్చి పంట పండిస్తున్నా కనీస మద్దతు ధర రాకపోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. రెండు నెలలుగా మార్కెట్‌లో మిర్చి ధర పడిపోతుండగా కనీసం సమీక్షించిన దాఖాలాలు లేకుండా పోయిందన్నారు.వెంటనే మార్కెట్‌లోని ధరకు అదనంగా క్వింటాపై రూ.10వేలు చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. రైతులు అధైర్యపడొద్దని బీఆర్‌ఎస్ అండగా ఉండి పోరాడుతుందని తెలిపారు.

### ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై

## క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎంసీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కన్న వెంకన్న, గుండెబోయిన చంద్రయ్య, వంగల రాగసుధ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీవో పీ.ఉమారాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1977 అసైండ్ యాక్టును తుంగలో తుక్కి భూములను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారు. రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోకపోవడమే కాకుండా ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నారు.



పట్టణంలోని మాధన్నపేట రోడ్డులోని సర్వే నెంబర్ 111లోని అసైండ్ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా చదను చేస్తూ క్రయ విక్రయాలకు ప్రయత్నిస్తున్నారనన్నారు. పేదలు గుడిసెలు వేసుకొని ఉంటే నిర్దాక్షిణంగా తొలగించి కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అంగ బలం, అర్థ, రాజకీయ బలం ఉన్న వారికి అధికారులు అండగా ఉంటున్నారని ఆరోపించారు. కాపాడాలని అనేక దఫాలుగా వినతి పత్రాలు ఇస్తే దాటవేసే ధోరణిని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. వెంటనే రియల్ ఎస్టేట్ వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి భూములను పరిరక్షించాలన్నారు. లేకపోతే ఎర్ర జెండా ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను రక్షించడానికి పూనుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) నాయకులు బైరబోయిన నర్సయ్య, ఎండీ.పాషా, అస్గర్, చొప్పరి పద్మ, చింతకింది వనమ్మ, గోనెల అనిత, పెండ్యాల సరిత, మురహరి సరోజన, పద్మ, సాంబ, అరుణ, సంపూర్ణ, నాగమణి, శివ నాగరాజు, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## స్కావెంజర్ల వేతనాలు చెల్లించాలి

### ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే పరిశుభ్రతకు మారుపేరైన స్కావెంజర్ల వేతనాలను వెంటనే అందించాలని సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్వో విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు.



అనం తరం ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్న కేశవులు మాట్లా డుతూ కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్కావెంజర్ల క్రమ బద్ధీకరణ అయి జీవితాలు చక్కబడతాయనుకుంటే ప్రభుత్వం నుండి కేటా యించిన కనీస వేతనం జూన్ నుండి ఇంత వరకు ఇవ్వకుండా స్కావెంజర్ల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. తక్షణమే 2024జూన్ నుండి నేటి వరకు బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కనీస వేతన సవరణ చట్టం ప్రకారం నెలకు రూ.26వేలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో స్కావెంజర్లకు ప్రభుత్వం కేటాయించిన వేతనాన్ని తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో ఏఐటీ యూసీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మియాపురం గోవర్ధనచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు బొట్ల శ్రీనివాస్, స్కావెంజర్స్ ఎండీ సైదాబీ, రామారావు, పాషా, సుభాన, విజయ, మేకల కవిత, సూరయ్య, వినోద్, పద్మ, సునీత, విజయ, రమ, ధోనికెల లక్ష్మి, శ్వేత, బట్టు స్వరూప, పుష్పమ్మ పాల్గొన్నారు.

## ఈ నెల25 నుంచి 27 వరకు మద్యం దుకానాలు బంద్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈ నెల 27 న జరుగు ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వరంగల్ జిల్లాలోని అన్ని మద్యం షాపులు, బార్, రెస్టారెంట్లు, కల్లు దుకాణములు, కల్లు డిపోలు ఈ నెల 25 సాయంత్రం 4గంటల నుండి ఈ నెల 27 సాయంత్రం 04గంటల వరకు మూసివేయ బడునని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లాలోని అన్ని మద్యం షాపులు బార్, రెస్టారెంట్లు, కల్లు దుకాణంలో మరియు కల్లు డిపోల లైసెన్సీలు ఇట్టి నిబంధనకు సహకరించగలరు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడునని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


మహారాజశ్రీ మూడవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు, హన్మకొండ

**O.S.NO. 1063/2024**

1. మాడుగుల సరోజిని @ జన్ను సరోజ
2. మాడుగుల మైకెల్ క్రిస్టఫర్
3. మాడుగుల ఇమ్మాన్యుల్
4. మాడుగుల సంతోష్‌కుమార్ ...వాదులు

మరియు

1. ది స్టేట్ ఆఫ్ తెలంగాణ రిప్రెసెంటడ్ బై డిస్ట్రిక్ కలెక్టర్, హన్మకొండ
2. ది సబ్ రిజిస్ట్రార్, హన్మకొండ ( అర్బన్ )
3. ది కమీషనర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్, వరంగల్
4. ఎవరికి సంబంధించితే వారికి

**నోటీస్**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన వాదులు అనగా మొదటి వాది గారి భర్త మరియు రెండవ నుండి నాల్గవ వాదుల గారి తండ్రి గారైన మాడుగుల డేవిడ్ గారు అనారోగ్యముతో మరణించినందున పైన తెలిపిన వాదులు వారికి లీగల్ హేర్ సర్టిఫికెట్ నిమిత్తము పైన తెలిపిన గౌరవ కోర్టు నందు దరఖాస్తు చేసియున్నారు. కావున పైన తెలిపిన గౌరవ కోర్టు వారి ముందు తేది: 06-03-2025 రోజున ఉదయం 10-30 ని॥లకు సదరు కేసు పిలువబడును. ఇట్టి విషయము నందు ఎవరికైనా ఎట్టి అక్షేపణలు ఉన్న స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు కావచ్చును. లేని ఎడల ఎట్టి అభ్యంతరములు రాలేదని తలచి లీగల్ హేర్ సర్టిఫికెట్ మంజూరు చేయబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

**RAJOJU VENU GOPAL,**
**A. KARUNAKAR**
**ADVOCATES**
**VISHNUPURI, KAZIPET,**
**HANAMKONDA,Cell:7382446923**



**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT WARANGAL**
**O.S. NO. 1614 OF 2022**

Between:
Punjab National Bank, Warangal Branch, Rep., by it's Branch Manager ...Plaintiff

AND

Smt. Namratha Babulal Ramasaka ...Defendant

D. Smt.Namratha Babulal Ramasaka W/o. Babulal Ramasaka, R/o. H.No. 2-2-429, Tailor Street, Hanamkonda, Warangal.

Please take summons that the above suit is posted to 24-03-2025 for your appearance. You are hereby summoned to appear before the above Hon'ble Court on 24-03-2025 by 10.30 A.M. in person or through an Advocate to answer the claim, failing which the matter will be heard and decided in your absence.

**// By order of the Hon'ble Court//**
**BH. NAGESWARA RAO**
**Advocate**
**16-4-1114, Shivanagar,**
**Warangal.**


## ప్రతి మహిళ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



ప్రతి మహిళ ఆర్థికంగా అభివీద్ధి చెందాలని, అందుకు తప్పనిసరిగా, బాధ్యతగా డబ్బును పొదుపు చేసి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఆర్బీఐ వారి వారోత్సవాల్లో భాగంగా ఆర్థిక క్రమశిక్షణ వారోత్సవాలను నిర్వస్తున్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ వారోత్సవాలు ఈ నెల 24నుంచి 28వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా శ్రేయస్సు కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక క్రమశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ప్రథమ బాధ్యతగా గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హావేలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోటా ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

### ఆశావహులు అలెర్ట్

### మార్చి 20న పోలింగ్, కౌంటింగ్

### వరంగల్‌కు దక్కేనా ఎమ్మెల్సీ బెర్త్..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. మార్చి 29వ తేదీన రాష్ట్రంలో ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బిఆర్‌ఎస్ నాయకురాలు, విప్ సత్యవతి రాథోడ్ వున్నారు. గత నెలలోనే సత్యవతికి మండలిలో విప్‌గా నియమితులయ్యారు. అసెంబ్లీలోని బలాబలాలరీత్యా కాంగ్రెస్ పార్టీ 4ఎమ్మెల్సీలను దక్కించుకునే అవకాశముంది. ఇందులో ఎంఐఎం ఒక స్థానాన్ని మిత్రపక్షంగా దక్కించుకున్నా మరో 3ఎమ్మెల్సీ స్థానాలకు చాలా మంది ఆశావహులు ఎదురుచూస్తున్నారు. మార్చి 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. మార్చి 10వ తేదీ నామినేషన్లకు తుది గడువుగా ప్రకటించారు. మార్చి 20వ తేదీన పోలింగ్, అదే రోజు కౌంటింగ్ నిర్వహించి గెలిచిన అభ్యర్థులను అధికారికంగా ప్రకటించనున్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడంతో ఆశావహులు యుద్ధప్రాతిపదికన తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎమ్మెల్సీ పదవి కోసం చాలా మంది ఆశావహులు ఎదురుచూస్తున్నారు. వీరంతా ఇప్పటికే రాజధానిలో మకాం వేసి ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు.

**కాంగ్రెస్‌లో పోటాపోటీ..?**




ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు కీలక నేతలు ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్నారు. సీఎం సలహదారులు వేం నరేందర్‌రెడ్డితో పాటు దొమ్మాటి సాంబయ్య పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. 'వేం'కు ఇప్పటికే సీఎంకు సలహదారులుగా వుండడం, కేబినెట్ హోదా వుండడంతో తరువాతి స్థానంలో దొమ్మాటి సాంబయ్యకే అవకాశాలు అధికంగా వుండే ఛాన్స్ వుందన్న ప్రచారం జరుగుతుంది. మాదిగ సామాజిక వర్గానికి సరైన ప్రాతినిధ్యం కేబినెట్‌లో లేదన్న విమర్శల నేపథ్యంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన దొమ్మాటి సాంబయ్యకు అవకాశం ఇవ్వడం ద్వారా మాదిగ సామాజిక వర్గంలో వున్న అసంతృప్తిని తగ్గించవచ్చున్న అభిప్రాయాలు పార్టీలో వ్యక్తమవుతున్నాయి. ఇదిలావుంటే వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ సైతం ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తున్నారు. 'వేం'కు అత్యంత సన్నిహితుడైన 'దొమ్మాటి'కి ఈసారి ప్రాధాన్యతనిచ్చే అవకాశముందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనేక అవకాశాలు కోల్పోయిన 'దొమ్మాటి' సంయమనంతో విధేయతతో పార్టీలోనే కొనసాగుతుండడం చర్చనీ యాంశంగా మారింది. వరంగల్ ఎంపి టికెట్ వచ్చినట్టు వచ్చి చివర్లో తప్పింది. ఇలా ఎన్నో అవకాశాలు వచ్చిన చివరికి ఏ పదవి దక్కలేదు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు వేం నరేందర్‌రెడ్డి, సీతక్క, దొమ్మాటి సాంబయ్య కాంగ్రెస్‌లో చేరిన విషయం విదితమే. ఇందులో 'దొమ్మాటి'కి మాత్రమే ఇప్పటి వరకు ఎలాంటి పదవి దక్కలేదు. మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళీధర్‌రావు ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తున్నా సురేఖ మంత్రి పదవిలో వుండడంతో ఎమ్మెల్సీ బెర్త్ దక్కే అవకాశాలు లేవన్న ప్రచారం పార్టీలో జరుగుతుంది.

**వరంగల్‌కు ఎమ్మెల్సీ బెర్త్ దక్కేనా..?**


ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నుండి ఎవరికి ఎమ్మెల్సీ ఛాన్స్ దక్కే అవకాశముందన్న విషయంపై సర్వత్రా చర్చ సాగుతుంది. ఎమ్మెల్సీ పదవుల విషయంలో ఆశావాహుల జాబితా పెద్దగానే వుంది. శాసనమండలికి సంబంధించి మార్చి నెల 29వ తేదీన పదవీ విరమణ చేస్తున్న బీఆర్‌ఎస్ నేత, విప్ సత్యవతి రాథోడ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ అయ్యే అవకాశం వస్తుందా ? లేదా ? అన్న చర్చ బిఆర్‌ఎస్ పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గత నెలలోనే సత్యవతిని మండలిలో విప్‌గా ఆ పార్టీ నాయకత్వం నియమించింది. ఈ క్రమంలో మళ్లీ బిఆర్‌ఎస్‌కు ఈ ఎన్నికల్లో వచ్చే ఒకే ఒక్క ఎమ్మెల్సీ స్థానాన్ని సత్యవతి రాథోడ్‌కే ఇచ్చే అవకాశముందని ఆమె వర్గీయులు భావిస్తున్నారు. ఇదిలావుంటే బిఆర్‌ఎస్ పార్టీ నుండి మరికొందరు నేతలు సైతం ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తున్నట్లు ఆపార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది. ఏదేమైనా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గత కొన్నేండ్లుగా ఉమ్మడి జిల్లాకు అధిక ప్రాధాన్యత లభిస్తుంది. ఈ తాజా ఎన్నికల్లో ఏ పార్టీ ఉమ్మడి వరంగల్ నేతలకు అవకాశమిస్తుందో చూడాలి మరీ.

## మార్కెట్‌కు పోటెత్తిన మిర్చి

**- సుమారు 90వేల బస్తాల రాక**

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం మిర్చి పోటెత్తింది. మార్కెట్ యార్డులో ఎటు చూసినా మిర్చి బస్తాలతో నిండిపోయింది.



మార్కెట్కు సోమవారం సుమారు 90వేల మిర్చి బస్తాలు వచ్చాయి. సోమవారం తేజ రకం మిర్చి 25వేల బస్తాలు రాగా ధర గరిష్టంగా రూ. 13వేల ఐదు వందలు పలకగా కనిష్టంగా 10,500, మోడల్ ధర రూ. 12వేలు పలికింది. వండర్ హాట్ 2వేల బస్తాలు రాగా గరిష్ట ధర 16,200 కనిష్ఠ ధర 13వేలు పలుకగా మాడల్ ధర రూ.15వేలు, యూఎస్ 341 రకంమిర్చి 16వేల ఐదు వందల బస్తాలు రాగా గరిష్ట ధర 13300 కనిష్ట ధర 15500 మోడల్ ధర 12వేలు పలక, దీపిక 200 బస్తాలు రాగా గరిష్ట ధర 17300 కనిష్ట ధర 13వేలు, మోడల్ ప్రైస్ 16000 పలకగా దేశీ రకం మిర్చి 100 బస్తాలు రాగా గరిసెదర 27,000 కనిష్ఠ ధర 20000 మోడల్ ప్రైస్ 25000 పలికింది సింగిల్ పట్టి పది బస్తాలు రాగా గరిష్ట ధర 26000 పలుకగా భయాడిగి రకం మిర్చి 90 బస్తాలు రాగా గరిష్టద 24000 కనిష్ట ధర 20000 పలకగా మోడల్ ధర 22000 పలికింది తాలూరకం 2000 బస్తాలు రాగా గరిష్టద ఆరువేలు పలకగా కానిస్టే ధర 2500 మోడల్ ప్రైస్ 4500 పలికింది. కాగా ఈ సీజన్లో ఇంత పెద్ద మొత్తంలో మిర్చి రావడం ఇదే తొలిసారి అని వ్యాపారులు మార్కెట్ అధికారులు ఆనందం వ్యక్తం చేశారు.

## జీవంజీ దీప్తికి నేడు అభినందన సభ

### కల్లెడ ఆర్‌డిఎఫ్‌కు మంత్రి సీతక్క, ఎంపీ కావ్య రాక

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ ఆర్‌డిఎఫ్ వనితా అచ్యుతాపాయి విద్యాలయ జూనియర్ కళాశాలలో నేడు (మంగళవారం) అర్జున అవార్డు గ్రహీత దీప్తి జీవంజీకి సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆడేపు జనార్ధన్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దన్ససరి సీతక్క, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, మాజీ మేయర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, తెలంగాణ అగ్రికల్చరల్ కమిటీ సభ్యులు భవానిరెడ్డి, వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పర్వతగిరి మండలంలోని పురప్రముఖులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యావంతులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.

# కార్మిక ప్రజా వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రం

**-సీఐటీయూ రాష్ట కార్యదర్శి ఎస్ఎస్ ప్రసాద్**

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. సోమవారం నగరంలోని పోచమ్మ మైదాన్ సమీపంలోని రత్న హోటల్లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సాగర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరి మరోసారి వెళ్లడైందన్నారు. దేశంలో ఉన్న సామాన్య ప్రజలపై కార్మిక వర్గంపై అనేక భారాలు మోపుతూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసేలా ఉన్న మోడీ సర్కార్ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ కర్షక, కార్మిక, రైతు, ప్రజా సంఘాలు పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోటును పూడ్చుకునేందుకు ప్రభుత్వ రంగ సంస్థల్లోని 47వేల




కోట్ల విలువ చేసే వాటాలను అమ్మేయాలని ప్రతిపాదించారన్నారు. భీమా రంగంలో 75శాతం నుండి 100శాతం విదేశీ పెట్టు బడిదారులకు అనుమతిస్తూ దేశీయ భీమారంగాన్ని ప్రమాదంలో పడేసిందన్నారు. విద్యుత్తు మైనింగ్ రంగాలను పూర్తిగా ప్రైవేటీ కరణకు బడ్జెట్లో ప్రతిపాదించడం అత్యంత ప్రమాదకరమన్నారు. మరోవైపు మౌలిక వసతుల కల్పన మెడికల్ టూరిజం సోలార్ విద్యుత్ వాహనాల షిప్పుల తయారీ రంగాలలో పిపిపి పద్ధతులు ప్రవేశపెట్టి పారిశ్రామిక రంగాలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అంటూనే రైతు రుణమాఫీ పథకం కింద ధరల స్థిరీకరణ చట్టానికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టి ఉద్యోగాల భర్తీ ప్రణాళికలు లేకుండానే ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తూనే తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిందన్నారు. పారిశ్రామిక రంగానికి గతంతో పోలిస్తే నిధులు తగ్గించడం అన్యాయమన్నారు. నవరత్నాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ప్రైవేటీకరణ వేగవంతం చేసే చర్యలు చేపట్టిందని తద్వారా నిరుద్యోగము వేతనాలలో కోత ప్రజలలో కొనుగోలు శక్తిని కుదించడం ద్వారా ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నమైతుందన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు సంపన్నులకు మరిన్ని రాయితీలు ఇచ్చి ప్రోత్సహించడం దుర్మార్గమైన చర్య అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి నాయకులు బ్రహ్మచారి, రతన్ గౌడ్, రాజు, సదానందం, శంకర్, రాఘవరెడ్డి, రమేష్, నరేష్, యాదగిరి, శ్రీనివాస్, సలీం, సంపత్, మారయ్య కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే సమ్మె తప్పదు

### తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్

నవతెలంగాణ-వరంగల్

కాకతీయ వైద్య కళాశాల మెన్స్ ఉమెన్స్ హాస్టల్ నందు పని చేస్తున్న వర్కర్స్‌కు ఏడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ అన్నారు.



కాకతీయ మెడికల్ కళాశాల ప్రధాన ద్వారం ఎదుట ధర్నా నిర్వహించారు. మూడు మార్చి 2025లోపు పెండింగ్ వేతనాలు చెల్లించనిపక్షంలో నాలుగు-మార్చి 2025 నుండి సమ్మె చేస్తామని తెలిపారు. ఇప్పటి కైనా కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాటం రాంకుమార్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కళాశాల బ్రాంచి నాయకులు అల్లం రమేష్,దేవరకొండ రాణి, పర మేష్, బిట్ల రాము, పల్లె రాజకుమారి బరుపాటి యాకయ్య, హన్మకొండ రవి,మేకల బాబు, అతిక్, మంద కవిత, రమేష్ ,మేకల సుమన్, సునీత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ప్లానింగ్ వరంగల్‌లో అటాక్..!

### వరంగల్ డాక్టర్ సుమంత్‌రెడ్డిపై హత్యాయత్నం

### మహారాష్ట్రలో నిందితులను పట్టుకుని వరంగల్‌కి తీసుకు వస్తున్నట్లు సమాచారం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్‌లో డాక్టర్ సుమంత్‌రెడ్డి ఘటన సంగారెడ్డిలో మర్డర్ చేయడానికి ప్రణాళికలు చేసుకొని వరంగల్ బట్టుపల్లి రోడ్డులో అటాచ్ చేసి హత్యాయత్నం చేశారని ప్రచారం సాగుతుంది. ఈ ఘటనకు వివాహేతర సంబంధమే కారణమై ఉంటదని నగరంలో చర్చ సాగుతుంది. ప్రియుడికి సుపారి ఇచ్చి భర్తను హత్యచేయాలని మర్డర్ ప్లాన్‌కు ఏఆర్ కానిస్టేబుల్ రాజు సహకారం సామెల్ తీసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. డాక్టర్ సుమంత్‌రెడ్డి భార్య ఫ్లోరా కొన్నాళ్ల సంగారెడ్డిలో కొన్ని రోజుల పాటు డాక్టర్‌గా పనిచేసినట్లు తెలుస్తోంది. భార్య ఫ్లోరా సంగారెడ్డిలో జిమ్‌కి వెళుతున్న సమయంలో సామెల్ అనే యువకుడు పరిచయం కావడంతో వివాహేతర సంబంధానికి దారి తీసిన ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడిందని, ఈ విషయం తెలియడంతో భార్య ఫ్లోరాని డాక్టర్ సుమంత్‌రెడ్డి మందలించినట్లు చర్చ సాగుతున్నది. తర్వాత కొన్ని రోజులకు వరంగల్‌కు భార్యాభర్తలు వచ్చి కాజీపేటలో క్లినిక్ పెట్టుకున్నట్లు, రంగశాయిపేటలో డిగ్రీ లెక్చరర్‌గా ఫ్లోరా పని చేసినట్లు సమాచారం.

సుమంత్‌ని చంపేస్తే ఇద్దరు కలిసి ఉండవచ్చని ఫ్లోరా ప్లాన్ చేసుకుని, సామెల్ మర్డర్ ప్లాన్‌కి గచ్చిబౌలిలో ఏఆర్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న రాజు సహాయం సామెల్ తీసుకొని వరంగల్ బట్టుపల్లీ రోడ్డులో కారు అడ్డగించి నడి రోడ్డుపై సుమంత్‌పై ఐరన్ రాడ్లతో నిందితులు దాడి చేసినట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. డాక్టర్ సుమంత్‌రెడ్డి ప్రస్తుతం చావుబతుకుల్లో ఉన్నట్లు సమాచారం.

## విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి

### జిల్లా కామన్ పరీక్షల కార్యదర్శి గారె కృష్ణమూర్తి

నవతెలంగాణ-పర్వతగిరి

పదవ తరగతి చదువు తున్న విద్యార్థులు వంద శాతం ఉత్తమ ఫలితాలు సాధించా లంటే సెల్ ఫోన్‌కు దూ రంగా ఉండాలని వరం గల్ జిల్లా కామన్ పరీక్షల కార్యదర్శి గారె కృష్ణమూర్తి తెలిపారు.



మండల కేంద్రంలోని జెడ్పీ ఎస్ఎస్ పాఠశాలలో సోమవారం స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్‌బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో ఆయన పాల్గొని మార్చి నెలలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఎస్ఎస్‌సిలో వంద శాతం ఫలితాలు రావాలంటే ప్రతీ విద్యార్థి సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యంగా ఉండటానికి మంచి ఆహారం తీసుకోవాలని, ప్రధాన మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతత కలిగి ఉండాలని సూచించారు.

## ఎర్రబెల్లిని కలిసిన బీఆర్‌ఎస్ పట్టణ నూతన కమిటీ

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఇటీవలనే వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కమిటీ సభ్యులు మాజీమంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదే శాల మేరకు వర్ధన్నపేట పట్టణ నూతన కమిటీని ఎన్ను కున్నారు. ఎన్నికైన పాలకవర్గాన్ని ఎర్రబెల్లి దయాకర్ రావు అభినందించారు. ఈ సందర్భంగా మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేశారు.



ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ దేవస్థానం చైర్మన్ యాదవ్, సీనియర్ నాయకులు తుమ్మల యకయ్య, కౌన్సలర్ బాణోతు.అనిత శ్రీను,పిట్టల.రాజు,నూతన కమిటీ సభ్యులు పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్,ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్ ఉపాధ్యక్షులు భూక్య రామన్న, కందుకూల నరసయ్య,కోశాధికారి ఎండీ సోయల్, యూత్ అధ్యక్షులు తిరుపతి సురేష్, మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్,భూక్య.గోర, ఎండీ.రహీమ్ పలువురు పాల్గొన్నారు.

# తప్పు చేసిన వారు తప్పించుకోలేరు

### వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్

### భార్యా, అత్తామామలపై దాడి చేసిన నిందితుడి వివరాలు వెల్లడించిన పోలీసులు

నవతెలంగాణ-వరంగల్

ప్రస్తుతం ఉన్న టెక్నాలజీతో ఎవరు తప్పు చేసినా పోలీసుల నుండి తప్పించుకోలేరని వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ అన్నారు. ఇటీవల భార్య, అత్తామామలపై దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేశామని వరంగల్ ఏసీపీ నందిరామ్‌నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ శంభునిపేట నాగమయ్య గుడి దగ్గర ఎస్సీ కాలనీకి చెందిన కోట చంద్రశేఖర్ పేయింటింగ్, రాడ్ బైండింగ్ పని చేస్తుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో నిందితుడికి వరుసకు మామ అయిన జన్ను బాబు కూతురు పల్లవి పరిచయం కాగా ఇద్దరు ప్రేమించుకొని పెద్దల సమక్షంలో 2022లో పెళ్లి చేసుకున్నారు. అప్పటి నుండి నిందితుడు చిన్నచిన్న పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మద్యం తాగుతూ మద్యానికి బానిసయ్యాడు.ఈ క్రమంలో భార్యాభర్తలకు గొడవ




జరిగేది. పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించి నచ్చజెప్పారు. అయినప్పటికీ చంద్రశేఖర్‌లో మార్పు రాకపోవడంతో సఖి సెంటర్లో కూడా వీరికి కౌన్సిలింగ్ చేశారు. అయినా మార్పు రాకపోవడంతో పల్లవి పోచమ్మ మైదాన్‌లో తన తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. దీంతో వేరేవాళ్లతో సన్నిహితంగా ఉంటుందని ఆమెపై పగ, కోపం పెంచుకుని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని పథకం ప్రకారం గత నెలలో మిల్స్ కాలనీ ఏరియాలో కత్తులు తయారు చేసే వారి వద్ద మటన్ కోసే కత్తిని రూ.500 లకు కొనుగోలు చేసి అదను కోసం చూసి ఈ నెల 20న పల్లవి నివసిస్తున్న ఇంటి దగ్గరికి వచ్చి నిందితుడి మామ ఇంటి బయట మనవడికి పాలు తాగిస్తుండగా ఇదే అదనుగా భావించి నిందితుడు ఇంట్లోకి వెళ్లి తన వెంట తెచ్చుకున్న కత్తితో భార్య పల్లవి ముఖముపై విచక్షణారహితంగా దాడి చేశాడు. వెంటనే పల్లవి గట్టిగా అరవగా బయట ఉన్న పల్లవి తల్లిదండ్రులు ఇంటిలోకి వచ్చి అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిని కూడా చంపాలని నిందితుడు వారి ముఖముపై విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆ తర్వాత నిందితుడు కాలేశ్వరం వెళ్లారు. ఈ రోజు తన ఇంటికి వెళ్దామని ములుగు రోడ్డు వద్ద ప్యాసింజర్ ఆటో ఎక్కి కరీమాబాద్ వైపు వెళుతుండగా, పోలీసులు పాపయ్యపేట చమన్ దగ్గర వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో నిందితుడు ఆటో దిగి పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకున్నట్టు తెలిపారు. నిందితుడు ఇంటిలో దాచిపెట్టుకున్న కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై మటువాడ ఇన్స్పెక్టర్ టి.గోపి నిందితుడుని పట్టుకునేందుకు రెండు బృందాలను ఏర్పాటు చేసి పక్కా సమాచారంతో నిందితున్ని పట్టుకున్నారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన మటువాడ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి.గోపి, సబ్ ఇన్స్పెక్టర్ లు సాంబయ్య, విటల్ లను మటువాడ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన క్రైమ్ పార్టీ సిబ్బంది పీసీ విజయ్‌కాంత్, నాగేశ్వరరావుని ఏసీపీ నందిరాం , డీసీపీ షేక్ సలీమా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అభినందిచారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామంలో ధోని సంపత్ హైమ దంపతుల కుమారుడు ధోని రంజిత్-శ్రీ కావ్య నూతన వధూవరులను సోమవారం వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు ఆశీర్వదించారు.ఆయనతో పాటు ధోని దేవేందర్, భూక్య శ్రీను, మండల యూత్ మాజీ ప్రెసిడెంట్ ఉడుతబోయిన కష్ణ, సొసైటీ డైరెక్టర్ అసావత్ షాంప్ల, బానోత్ బద్రు, బానోత్ ఈర్య, శ్రీను, ఎల్ల సమ్మయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు. చెరువు ముందుతండాలో కాంగ్రెస్ నాయకులు బీలునాయక్ సోదరుని కుమారుని వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం సీనియర్ నాయకురాలు ఆశీర్వదించారు.

# నవతెలంగాణ

సమస్త తెలుగు వేదిక

2

# హనుమకొండ

మంగళవారం | ఫిబ్రవరి 25, 2025 | www.navatelangana.com


## పశువుల షెడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

- దామెర ఎంపీడీవో గజ్జల విమల



**నవతెలంగాణ-దామెర**

పశువుల షెడ్ల నిర్మాణాలను మార్చి 15లోపు యజమానులు పూర్తి చేయాలని దామెర ఎంపీడీవో గజ్జల విమల అన్నారు. ఉపాధిహామీ పథకంలో నిర్మిస్తున్న పశువుల షెడ్ల యజమానులతో సోమవారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో హాజరై మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పశువుల షెడ్ల నిర్మాణ రైతులు మార్చి 15లోగా పూర్తి చేసుకోవాలన్నారు. అనంతరం రైతులు షెడ్లను ఏ విధంగా నిర్మించుకోవాలో ఉపాధిహామీటెక్నికల్ సిబ్బంది రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శారద, ఉపాధి హామీ సిబ్బంది, పశువుల షెడ్ల నిర్మాణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**మట్టిరోడ్డు పనుల పరిశీలన ...**

మండలంలోని కొగిల్వాయిలో ఈజీఎస్‌లో నిర్మిస్తున్న మట్టి రోడ్డు పనులను ఎంపీడీవో గజ్జల విమల సోమవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలోని ఉపాధిహామీ జాబ్ కార్డు కలిగిన వారు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. రోడ్డు నిర్మాణం వలన రైతులు పొలాల వద్దకు వెళ్లడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

## మార్చి 1 నుండి స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

కాకతీయ విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (సెల్ట్) ఆధ్వర్యంలో 'స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్ అలోంగ్ విత్ సాఫ్ట్ స్కిల్స్‌'పై 40 రోజుల శిక్షణ తరగతులు మార్చి నెల 1 నుంచి, విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ విభాగంలోని సెల్ట్‌లో ఏప్రిల్ 9 వరకు జరుగుతాయి అని సెల్ట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.మేఘనారావు తెలిపారు. ఆసక్తి ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు,విశ్రాంత ఉద్యోగులు, గృహిణులు, నిరుద్యోగులు, ఇతరులు సెల్ట్ కార్యాలయంలో నియమిత ఫీజు ప్రిన్సిపాల్ కార్యాలయం లో చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించిన డీఈ

**నవతెలంగాణ-ఎల్కతుర్తి**



హనుమకొండ సర్కిల్ రూరల్ డివిజన్ దామెర సబ్‌స్టేషన్ పరిధిలోని (ఎల్కతుర్తి) అదనంగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ వలన వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందనిడివిజినల్ ఇంజనీర్ బి. సామ్యనాయక్ అన్నారు. ఈకార్యక్రమంలో డివిజినల్ ఇంజనీర్లు దర్శన్ కుమార్, ఏడిఈ వంశీకృష్ణ, జానకిరాంరెడ్డి, ఏఈ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించాలి

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

ఈ నెల 27న జరుగునున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు, కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్- మెదక్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయాలకతీతంగా బీసీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 26 వేల ఓట్లు ఉంటే అందులో 2 వేల ఓట్ల మాత్రమే అగ్ర కులాలకు వారివి ఉన్నాయని, మిగతా ఓట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందినవన్నారు. బీసీఅభ్యర్థులను గెలిపించడం ద్వారా రాష్ట్రంలో బీసీల శకం ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. జనాభాలో 90 శాతం ఉన్న బహుజనులు ఏకమైతే5శాతం ఉన్న అగ్రవర్ణాలు ఓడించవచ్చునని పేర్కొన్నారు. ఎన్నికల్లో అగ్రకులాల నోట్లను తిరస్కరించి బీసీలను గెలిపించి,బీసీ రాజ్యాధికార సాధన కోసం ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పట్టభద్రులు సహకరించాలని రవి కృష్ణగౌడ్ కోరారు.

## సెల్‌ఫోన్ అప్పగించిన ఎస్ఐ

**నవతెలంగాణ-ఎల్కతుర్తి**



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఎస్ఐ అక్కినేపల్లి ప్రవీణ్‌కుమార్ సోమ వారం అప్పగించారు. మండలంలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన కాస్పద నాగమణికి చెందిన రూ. 15వేల ఒప్పో ఫోన్ పోయిందని ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీ ఉపయోగించి బాధితురాలి ఫోన్ గుర్తించి బాధితురాలికి అందించారు. ఆయన వెంట ట్రైనింగ్ ఎస్ఐ గోవర్ధన్, కానిస్టేబుల్ కే.స్వరూప, సీఈఐఆర్ ఆపరేటర్ ఉన్నారు.

## బీఆర్ఎస్ నాయకులకు చల్లా పరామర్శ

**నవతెలంగాణ-దామెర**



మండలంలోని ఓగ్లాపూర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కిన్నెర రమేష్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం పరామర్శించారు. అనంతరం ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. సర్వోదయయూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్ తల్లి బంగారమ్మ ఇటీవల మృతి చెందగా వారి నివాసంలో దామోదర్ ని వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు పరామర్శించిన వారిలో నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, లేతాకుల సంజీవరెడ్డి, మధుసూదన్ రెడ్డి, పోలీస్ ధర్మారావు, దుబాసి నవీన్, కేతిపెల్లి శ్రీధర్‌రెడ్డి, పుల్యాల రఘుపతిరెడ్డి, గండు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రముఖ శైవ క్షేత్రాలైన కాళేశ్వరం, వేములవాడ, పాలకుర్తి, రామప్పకు ప్రత్యేకంగా బస్సులు నడుపుటకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి డిపో హనుమకొండ నుండి కాళేశ్వరంకు 30 బస్సులు, పరకాల డిపో 20 బస్సులు, వరంగల్-2 డిపో 4 బస్సులు మొత్తం 54 బస్సులు, వరంగల్ -1 డిపో పాలకుర్తికి 5 బస్సులు, తొర్రూరు డిపో పాలకుర్తికి 14 బస్సులు, మహబూబాబాద్ డిపో కురవికి 41బస్సులు, జనగామ డిపో కొమురవెల్లికి 50 బస్సులు, హనుమకొండ డిపో మెట్టుగుట్టకు 2 బస్సులు, వరంగల్-2 డిపో రామప్పకు 17బస్సులు, పరకాల డిపో 1, మొత్తం 18 బస్సులు, వరంగల్ రీజియన్ పరిధిలోని అన్ని డిపోల నుంచి 255 బస్సు ట్రిప్పులను నడుపుతున్నట్లు చెప్పారు. హనుమకొండ బస్టాండ్ నుంచి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు వేములవాడ నడిపించే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈనెల 25, 26, 27 తేదీల్లో శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుంది. ఆర్టీసీ సిబ్బందిని ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారిని వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరవేయుటకు నియమించడం జరిగింది.

**ప్రత్యేక బస్సుల చార్జీల వివరాలు...**

హనుమకొండ నుండి కాళేశ్వరం రూ.250లు, హనుమకొండ నుండి వేములవాడకు రూ.210లు, హనుమకొండ నుండి రామప్పకు రూ140లు, హనుమకొండ నుండి పాలకుర్తికి రూ.90లు, వరంగల్ నుండి మెట్టుగుట్టకు రూ.50లు, వరంగల్ నుండి ఐనవోలుకు రూ.50లు, మహబూబాబాద్ నుండి కురవి-రూ30లు, జనగామ నుండి కొమురవెల్లికి రూ.100లు, తొర్రూరు నుండి పాలకుర్తికి రూ.100లు ప్రయాణికులందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని శివరాత్రి సందర్భంగా ముక్కంటిని దర్శించుకుని ఆ దేవ దేవుని ఆశీస్సులు పొందుతూ ఆర్టీసీని ఆదరించాలని డి.విజయభాను తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- పరకాల ఆర్డీఓ డాక్టర్ కె.నారాయణ



**నవతెలంగాణ-పరకాల**

విద్యార్థులు చదువుపై దృష్టిసారించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు పరకాల మండల పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, సోషల్‌వెల్ఫేర్‌పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉత్తీర్ణత, వ్యక్తిత్వ వికాసంపై టీజీడబ్ల్యుఆర్ఐఎస్‌పాఠశాలలో కార్యక్రమం ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లి తండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు.అనంతరం ప్రఖ్యాత మోటివేటర్ దిలీప్ కుమార్ దాదాపు 2 గంటలపాటు విద్యార్థులకు చదువడం జ్ఞాపకశక్తి పెంచుకోవడం, పరీక్షలు రాయడంలో మెలకువల గురించి వివరించారు.ఎంపిడిఒ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఒకలక్ష్యం నిర్ణయించుకుని దాన్ని చేరుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు విజయలక్ష్మి, ఎంఈవో ఎస్.రమాదేవి, హెచ్ఎం సిహెచ్.మధు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ పహారాలో గ్రీన్‌ఫీల్డ్ హైవే ట్రెంచ్ పనులు

- అడుగడుగునా కొనసాగుతున్న నిరసనలు
- సమస్యలపై తొలగని ప్రతిష్టంభన
- భవిష్యత్ పరిణామాలకు దక్కని భరోసా



**నవతెలంగాణ-పరకాల**

ఎట్టకేలకు గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు మొదలయ్యాయి. గతవారం రోజులుగా పరకాల సబ్ డివిజన్ పరిధిలో అధికారులు పోలీస్ పహారా మధ్య ట్రెంచ్ పనులు కొనసాగిస్తున్నారు. పరకాల మండలం లక్ష్మీపురం, వెంకటాపూర్, మలకపేట ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ హైవే ట్రెంచ్ పనులు కొనసాగుతున్నాయి. విషయం తెలుసుకున్న ఆయా గ్రామాల భూ నిర్వాసితులు పనులను అడ్డుకోవడానికి ప్రయత్నం చేసే క్రమంలో పోలీసులు జోక్యంచేసుకోవడం పట్ల పలు విమర్శలు తలెత్తుతున్నాయి.ఇంతవరకు రైతులకు భూ నష్టపరిహారమే అందలేదని, నష్టపరిహారం అందించకుండా అధికారులు పనులు ఎట్లా మొదలుపెడతారంటు పలువురు రైతులు జాతీయ రహదారుల శాఖ అధికారులను ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా గ్రీన్‌ఫీల్డ్ హైవేపనులు గనుక మొదలైతే అనేక గ్రామాల పరిస్థితి సమస్యాత్మకంగా మారనుందనేది సాంకేతిక నిపుణుల అభిప్రాయం. గ్రామాల్లో విద్యుత్తు, సాగునీరు, రహదారుల సమస్య, వర్షాకాలంలో అనేక గ్రామాలు వరద ముంపుకు గురయ్యే ప్రమాదం, వేల ఎకరాల్లో పంట నష్టంజరిగే అవకాశం ఉన్నట్లు పలు విశ్లేషణలు తెలుపుతున్నాయి. ఈ సమ స్యలపై ఇప్పటివరకు హైవే అథారిటీ టెక్నికల్ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిందా..? ఇందుకు సంబంధించి అధికారులు ఎలాంటిప్రణాళికలు రూపొందించారనే ప్రశ్నలుసర్వత్రా వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో అలాంటి పరిశీలన జరిగినట్లయితే గ్రీన్‌ఫీల్డ్ హైవే ట్రెంచ్ పనులు కొనసాగించడం హైవే అథారిటీ అధికారు ల అత్యుత్సాహంగానే చెప్పాల్సి ఉంటుందనేది పలు వురి వాదన.

**పరిహారం చెల్లించడంలో చిక్కు సమస్యలు....**

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం 2021 సంవత్సరంలో నోటిఫికేషన్ వెలువడింది. అప్పటి నుండి అధికారులు భూసేకరణ కోసం ప్రయత్నిస్తున్నారు. నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రక్రియ జరుగుతున్నప్పటికీ భూసేకరణలో రికార్డు పరంగా ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారనేది రైతుల పరిస్థితి చూస్తే అర్థమవుతుంది. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో నవతెలంగాణ పత్రిక ప్రతినిధి జరిపిన సర్వేలో అనే అంశాలు వెలుగు చూస్తున్నాయి. డివిజన్ వ్యాప్తంగా సుమారు 60 నుండి 70 మంది రైతులు సర్వే నంబర్ మిస్ మ్యాచింగ్ కారణంగా పరిహారం పొందలేకపోతున్నామంటున్నారు. అనేక సంవత్సరాలుగా భూమి మోఖ మీదే ఉంటున్నాం అయినప్పటికీ మాకు హక్కు పత్రాలు లేవు, ప్రస్తుతం జరుగుతున్న ఈ గ్రీన్ ఫీల్డ్ హైవేలో మా భూములు పోతున్నాయి కానీ పరిహారం మాత్రం అందలేదంటు పలువురు రైతులు వాపోతున్నారు. చేతులు మారిన అసైన్డ్ ల్యాండ్ భూమికి సంబంధించి పరిహారం అందక నష్టపోయే ప్రమాదం ఎదురవుతుందనేది మరికొం దరు రైతుల ఆవేదన. ఇలా అనేక సమస్యలతో రైతులు పరిహారం కోసం ఎదురుచూస్తున్నక్రమంలో స్థానికంగా ఆందోళనకు దారితీసేఅవకాశం ఏర్పడుతున్నట్లు ఇంటెలిజెన్స్ నివేదికలు తెలుపుతున్నాయి.

**గ్రీన్ ఫీల్డ్ హైవేతో గ్రామాల్లో ఆందోళన ...**

పరకాల సబ్ డివిజన్ పరిధిలో 13 గ్రామాల్లో గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి ఏర్పడనుంది. హైవే నిర్మాణం 13 గ్రామాలకే పరిమితమైనప్పటికీ అనేక గ్రామాలను సమస్యాత్మకంగా మార్చేఅవకాశాలు ఉన్నట్లు పరకాల సబ్ డివిజన్ పరిధిలోని అనేక గ్రామాల ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ హైవేనిర్మాణ పనులు గనుక ప్రారంభమైనట్లయితే విద్యుత్తు లైన్లో మార్పులు జరగనున్నాయి. ఆయా గ్రామాలలో ఇప్పటి వరకు ఉన్న సబ్‌స్టేషన్లస్థానంలో మార్పులు చోటుచేసుకోనున్నట్లు విద్యుత్ అధికారులు తెలుపుతున్నారు. ఉదాహరణకు ప్రస్తుతం పరకాల మండలం మలకపేట గ్రామానికి నాగారం సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్తు సరఫరా జరుగుతుంది. గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తయినట్లయితే నాగారం సబ్ స్టేషన్ నుంచి మలకపేట విద్యుత్ సరఫరా కొనసాగించే అవకాశాలు లేవనేది తెలుస్తుంది. అదే గనుక నిజమైతే ఈ గ్రామానికి మరో సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా చేయాల్సి ఉంటుంది. ఇలా అనేక గ్రామాల్లో ఈ సమస్య ఎదురుకానున్నట్లు నిపుణుల అంచనా. మలకపేట గ్రామానికి వరద ముంపు సైతం ఏర్పడనున్నట్లు గ్రామస్తుల ఆందోళన. వర్షాకాలం సీజన్లో నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన మూడు చెరువులు, పరకాల మండలం నర్సక్కపల్లికి చెందిన మరో మూడు చెరువుల మత్తడి నీరుతో పాటు, వరద నీరు మలకపేట పెద్ద చెరువులోకి వచ్చి చేరనుంది. పెద్ద చెరువు మత్తడి, మాలచెరువు మత్తడినీటితోపాటు వరద నీరు నాగారం గ్రామంలోని గుర్రాలఅప్పీ చెరువులోకి వెళుతుంది. ఇది ప్రస్తుత వరదనీటి పరిస్థితి. అదే గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తి అయితే ఈ వరద నీటికి ఎలాంటి పరిష్కారం ఉంటుంది. అండర్‌ఫాస్ చేసి నాగారం చెరువులోకి పంపిస్తారా..? లేదంటే వరద నీటికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏదైనా ఉన్నాయా..? గ్రీన్ ఫీల్డ్ హైవే అథారిటీ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా అనేక గ్రామాలకు ప్రధాన రహదారులతోపాటు లింకురోడ్‌లు ఉన్నాయి. ప్రధాన రహదారులకు అండర్‌గేటు ఇచ్చిరవాణా వ్యవస్థ కొనసాగించే అవకాశాలు ఉన్నప్పటికీ లింక్ రోడ్లు మాత్రం తమ స్వరూపాన్ని కోల్పోనున్నట్లు అంచనా. వ్యవసాయక ప్రాంతాల్లో ఈ లింకు రోడ్లు అత్యంత ప్రాధాన్యత సంతరించుకొని ఉంటాయి. రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లావంటే లింక్ రోడ్లే ప్రధానం. ఆయాగ్రామాలకు ఈలింకు రోడ్లే అను సంధానం చేసే అవకాశాలు ఉన్నాయి. వాటి స్వరూపం గనక మారినట్లయితే మొత్తం రహదారుల స్వరూపమే మారనున్నట్లు ప్రజల్లో అపోహ నెలకొంది. ఇలా అనేక సమస్యలు గ్రీన్ ఫీల్డ్ హైవే తీసుకురానున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆందోళనగా ఫీల్ అవుతున్నారు.

వీటన్నింటికీ గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. అవసరమైతే గ్రామాల్లో గ్రామసభలు ఏర్పరిచి స్థానికంగా ఎదురయ్యే సమస్యలను గ్రామ సభ ద్వారా గుర్తించి వాటికి పరిష్కారం చూపడంతో పాటు ప్రజల్లో అవగాహన పెంచాల్సి ఉంటుంది అనేది పరకాల సబ్ డివిజన్ ప్రజల అభిప్రాయం. గ్రీన్ ఫీల్డ్ హైవే అథారిటీ అధికారు వీటన్నింటికీ పరిష్కారాన్ని చూపిస్తుందా..? లేదా..? వేచి చూడాల్సిఉంది. ఈ విషయమై వరంగల్ ఎన్‌హెచ్ పిడి దుర్గాప్రసాద్ వివరణ కోసం ఫోనులో ప్రయత్నించగా ఫోన్ ఎత్తి వివరణ కోరే సమయంలో మాట్లాడకుండానే ఫోన్ కట్ చేయడం గమనార్హం.

**గ్రీన్ ఫీల్డ్ హైవే తో తీవ్రంగా నష్టపోతున్న : గంటసామ్మిరెడ్డి, వెల్లంపల్లి గ్రామ రైతు**



భూమి ఆధారంగా బతుకుతున్న నా కుటుంబం గ్రీన్‌ఫీల్డ్ హైవే మూలంగా తీవ్రంగా నష్టపోతుంది. నాకున్న 5 ఎకరాల భూమి లో మధ్య నుండి జాతీయ రహదారి వెళుతుంది. రోడ్డుకు ఇరువైపులా కొంతభూమి మిగిలిపో తుంది. మిగిలిన భూమితో వ్యవసాయం కష్టంగా మారనుంది. అంతేకాకుండా హైవేకు అవతలివైపు ల్యాండ్ కు రహదారి సమస్య సాగునీరు అందించడం కష్టం. గ్రీన్‌ఫీల్డ్ హైవే మాబతుకుల్ని వ్యవసాయానికి దూరం చేస్తుంది.అందిన పరిహారంతక్కువే అధికారులు ల్యాండ్‌అవార్డు పెంచితే బాగుంటుంది.

**సర్వే నంబర్ మిస్ మ్యాచింగ్‌తో పరిహారం పొందలేదు : ఉప్పరి రవిందర్, మల్లక్కపేట రైతు**



నాకు మలకపేట గ్రామంలో 10 గుంటల భూమి. ఇది నాకు తల్లిదండ్రుల వారసత్వంగా వచ్చింది. పట్టా పాస్బుక్ ఉంది. మోక మీద నేనే ఉంటున్నాను. కానీ నాకు నష్టపరిహారం అందలేదు. చుట్టుపక్కల రైతులందరికీ పరిహారం అందినప్పటికీ నాకు పరిహారం అందకపోవడం ఇబ్బందిగా ఉంది. అధికారులు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి.తహసీల్దార్ కార్యాలయం చుట్టు రోజు తిరగలేక పోతున్నాము.

**గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసితుల సమస్యలకు త్వరలోనే పరిష్కరిస్తాం : డాక్టర్ కె.నారాయణ ఆర్డీవో, పరకాల**



గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూ నిర్వాసితులకు సంబంధించి అనేక సమస్యలు మా దృష్టికి వచ్చాయి. ల్యాండ్ సర్వేనంబర్లు మిస్ మ్యాచింగ్, అసైన్డ్ సమస్యలు, మోకా మీద ఉండి పట్టాలులేని పరిస్థితిని గుర్తించాము. త్వరలోనే తహసిల్దార్‌లతో నివేదికలు తెప్పించి పరిష్కారానికి ప్రయత్నించడం జరుగుతుంది. రైతులు ఎవరుఆందోళన చెందవద్దు అసైన్డ్ భూముల విషయంలో అసలు పట్టాదారులతో అవగాహన కుదుర్చుకోవాల్సినఅవసరంఉంది. పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నాం.

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన



**నవతెలంగాణ-సుబేదారి**

గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ న్యూస్ ఫెడరేషన్ (టి డబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం తెలంగాణవర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లాశాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలు గత ప్రభుత్వంతోపాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా పరిష్కరించడంలేదని ఇప్పటికైనా మా ప్రధాన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యల్లో ముఖ్యంగా ఇండ్లస్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యం లో సర్కారు రివ్యూపిటిషన్ వేసి వాదనలు చేయాలని జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే కొత్త విధానం ద్వారా నైనా స్థలాలు కేటాయించాలని కోరారు. కొత్తఆరోగ్యబీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలని ప్రభుత్వమే భరించాలని అన్ని ప్రభుత్వ, కార్పోరేట్ ఆసుపత్రుల్లో అమలయ్యే విధంగా చొరవ చూపాలని, కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో మీడియా అకాడమీ విఫలమైందని ఇప్పటికే రెండుసార్లు వాయిదా ఇప్పటికైనా వెంటనే కొత్త అక్రిడేషన్లు జారీచేయాలని డిమాండ్ చేశారు.

ఇతర రాష్ట్రాల మాదిరిగా రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఉద్యోగుల రక్షణ మాదిరిగా ప్రత్యేక చట్టం తేవాలని మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుండి ఇంటి వరకు యాజమాన్యాల భద్రత వహించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టీవీ.రాజుగౌడ్, పి.గోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐలయ్య, డెస్క్ జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు సిహెచ్.సోమనరసయ్య, కే.అశోక్, ఎల్.రఘుపతి, కార్యవర్గ సభ్యులు మండ రాజేష్, ఇసంపల్లి రమేష్, సుమన్, అంకేశ్వరపు రాజేందర్, సంపత్ రెడ్డి, కె.రాజేందర్, పి.శ్రీనివాస్, జె.అభిషేక్ తరులు పాల్గొన్నారు.

## శ్రీ రుద్రేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు

- నేటి నుండి మార్చి 1 వరకు ప్రత్యేక పూజలు
- భక్తుల ఉపవాస దీక్షల సందర్భంగా పండ్ల పంపిణీ
- రుద్రేశ్వరుని కళ్యాణోత్సవానికి లక్షలాదిగా తరలిరండి
- ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ



**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

మహాశివరాత్రి అత్యంత వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా రుద్రేశ్వరుని కళ్యాణోత్సవానికి భక్తజనం తరలిరావాలని వేయి స్తంభాల దేవాలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ పిలుపునిచ్చారు. హనుమకొండ లోని వేయి స్తంభాల దేవాలయం ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రారంభానికి మంగళవారం మంగళదాయకమని ఆయన సూచించారు. 26న మహాశివరాత్రి ఉత్సవాలు అతి వైభవంగా జరుగుతాయని పేర్కొన్నారు. ఉదయం 3:30 గంటలకు సుప్రభాత సేవ, ఉదయం 4 గంటలకు సామూహిక రుద్రాభిషేకం, నిత్య విధి హవనము, సాయంత్రం 6:45 నిమిషాలకు శ్రీ రుద్రేశ్వరి, రుద్రేశ్వరస్వామి వారి కల్యాణోత్సవం జరుగుతుందన్నారు. 27న గురువారం ఉదయం 5 గంటలకు సుప్రభాతం, గణపతి పూజ, స్వామివారికి రుద్రాభిషేకం, నాగవెల్లి జరుగుతుందన్నారు. 28 శుక్రవారం ఉదయం 5 గంటలకు సుప్రభాతం, గణపతి పూజ, రుద్రాభిషేకం, అన్న పూజ జరుగుతుందన్నారు. 01-03- 25శనివారం ఉదయం 5 గంటలకు సుప్రభాతం, గణపతి పూజ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, చందనోత్సవం, ఆకు పూజ, పూర్ణాహుతి, మహా పుష్పార్చనలు సాయంత్రం 4గంటలకు పండిత సత్కారము, మహాదీశ్వర వచనం, తీర్థ ప్రసాద వినియోగములు, భజనలు జరుగుతాయని తెలిపారు.

ఈ ఉత్సవాల ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా పాల్గొని బ్రహ్మోత్సవాలను ప్రారంభం చేస్తారని ఆయన తెలిపారు. శివరాత్రి రోజున జాగరణకు ఉపక్రమించిన భక్తజనానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిల ఆదేశాను సారం భక్తులకు పండ్ల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. శివుని కళ్యాణం రోజే జన్మదిన వేడుకలు జరుగుతాయని ఆయన తెలిపారు. స్వామివారికి వాసన లేని పుష్పాలంకరణనే ప్రీతికరమని భక్తులు అలాంటి పుష్పాలతోనే పూజలు నిర్వహిస్తే మంచిదని ఆయన పేర్కొన్నారు.

ఆలయ కార్యనిర్వహణ అధికారి అనిల్ మాట్లాడుతూ ఎండాకాలం నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం కోసం చలవపందిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాలు సీసీ కెమెరాల నిఘాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మూడు క్యూలైన్‌లను సద్వినియోగం చేసుకొని స్వామివారిని దర్శించుకుని కృపకుపాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో చల్లేటి కృష్ణమాచారి, సీనియర్ అసిస్టెంట్ మధుకర్, గట్టు మహేష్ బాబు, పూజారి పండుగ పానుగంటి ప్రవీణ్, మధుకర్, రామకష్ణ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లు సందర్శించిన డీసీపీ

**నవతెలంగాణ-నడికూడ**



మండల కేంద్రంలో 27 వ తేదీన జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ బూత్ నెంబర్ 29 ని ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ సందర్శించారు. ఈ సందర్భంగా బీసీకి మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీతో పాటు పరకాల ఏసీబీ సతీష్ బాబు, నడికూడ తాసిల్దార్ నాగరాజు, పరకాల సిఐ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి : అదనపు కలెక్టర్




**నవతెలంగాణ-సుబేదారి**

జిల్లాలోని బాలలసంరక్షణ కేంద్రాలు చైల్డ్‌కేర్ సంస్థలు కనీస ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్‌ఏ.వెంకటరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా తనిఖీ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం జిల్లాసంక్షేమ అధికారి జయంతి అధ్యక్షత నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యలగురించి వివిధశాఖల టోల్ ఫ్రీ నంబర్లను ప్రదర్శించాలని సూచించారు. ఈనెల 27 నుండి మార్చి5 వరకు జిల్లాలోని ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్, ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారికనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో తనిఖీ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి మాట్లాడుతూ హెల్త్ ప్రొఫైల్స్‌కు సంబంధించిన ఫార్మాట్‌ను జిల్లావైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించి అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటామని, అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు.

డిఐవో డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సందసాని రాజేంద్రప్రసాద్, కజాంపురం దామోదర్, బాలరక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్. అవంతి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్.ప్రవీణ్‌కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం.మౌనిక, డెమో వి.అశోక్ రెడ్డి, డాక్టర్ ఇక్తేదార్ హమీద్ , శిశుగృహ ఇన్చార్జి మేనేజర్ బి.మాధవి, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సిస్టర్ జెస్సీ సిరియాక్, సోషల్ వర్కర్లు జి సునీత, ఎస్.చైతన్య, ఓఆర్‌డబ్ల్యు పి.విజయ్‌కుమార్, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన.. అతివేగం

**నవతెలంగాణ-టేకుమట్ల**

అతి వేగం వల్ల ఒకరి ప్రానం పోయిన సంఘటన టేకుమట్ల మండలంలో చోటుచేసుకుంది. సీఐ మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధి అంకుషాపూర్ గ్రామానికి చెందిన మార పల్లి రాజ కొమురయ్య టేకుమట్ల నుండి అంకుషాపూర్ మీదుగా ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈక్రమంలో అతివేగంగా దూసుకొచ్చిన ద్విచక్ర వాహనం అతడిని ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన రాజకొమురయ్యను స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరొంచి రాజకుమురయ్యను చిట్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతిచెందినట్టు తెలిపారు. ఈమేరకు ద్విచక్ర వాహనదారుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



## సున్నంబట్టి వీధిలో చోరీ... బంగారం, నగదు అపహరణ

**నవతెలంగాణ-వెంకటాపురం**



మండల కేంద్రంలోని సున్నంబట్టి వీధిలో సోమవారం చోరీ జరిగింది. బాధితుడు కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... సున్నంబట్టి వీధికి చెందిన కృష్ణ వారం కిందట కుటుంబ సభ్యులతో కలిసి భ ద్రాచలం వెళ్లాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న నల్లపూసల గొలుసు, బంగారు చెవి కమ్మలు, రూ 10వేల నగదు అపహరించారు. చుట్టుపక్కల వారు తాళం పగులగొట్టి ఉండడం చూసి కృష్ణకు సమాచారమిచ్చారు. ఆయన సోమవారం ఇంటికి రావడంతో ఇంటి ముందు గేటు తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లో బీరువా తెరిచి వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. వెంటనే బాధితుడు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటన ప్రాంతాన్ని ఏఎస్ఐ పరిశీలించి వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

### ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశాం : ఈఓ ఎస్ మహేష్

**నవతెలంగాణ-కాళేశ్వరం**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వరముక్తేశ్వర స్వామి ఆలయంలో నేటి నుండి 27 వరకు జరుగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వమణాధికారి(ఈఓ) ఎస్ మహేష్ అన్నారు. కాళేశ్వరంలోని ఆలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యాలయ ఆవరణలో సందర్శకుల కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపులు, 108, 104 అందుబాటులో ఉంటాయని అన్నారు. ప్రత్యేక బస్సులు నడవనున్నట్టు చెప్పారు. గోదావరిలో డేంజర్ జోన్లు గుర్తించి రెడ్ ఫ్లాగ్‌లు, గజఈతగాళ్లు, రిస్క్యూ టీంలు, అందుబాటులో ఉంటాయని అన్నారు. గోదావరిలో ప్రత్యేక దుస్తుల గదులు ఏర్పాటు చేశామని అన్నారు. గోదావరి, ఆర్టీసీ బస్టాండ్, ఆలయం, అదిముక్తీశ్వర స్వామి ఆలయం వద్ద నీటి సరఫరా చేస్తున్నారని తెలిపారు. వీఐపీ ఘాట్, పాఠశాల, గుండం చెరువు, పుష్కర ఘాట్ల వద్ద మురుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. మూడు రోజుల పాటు భక్తి సంగీతాలు, హరికథ, భజన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. కాళేశ్వరం గ్రామస్తుల కోసం ఉదయం 8గంటల నుండి రాత్రి 8గంటల వరకు ప్రత్యేక దర్శనాలు, దేవాలయంలో ప్రత్యేకంగా విద్యుదీపాలు అలంకరణ ఆలయం తరుపున అన్నదానం వంటివి ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సందర్శకులు 2లక్షలమందికి పైగా వస్తారని, వారి కోసం ఆలయంలో సరిపడా ప్రసాదం అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా అభిషేకాలు, అర్చనల కోసం 20మంది అర్చకులు, 100మంది వాలంటీర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మహాశివరాత్రి రోజు కళ్యాణంలో పాల్గొనాలనుకునే వారు రూ.1000 చెల్లించాల్సి ఉంటుందన్నారు. క్యూలో ఉండే భక్తుల కోసం ప్రత్యేకంగా తాగునీరు, మజ్జిగ ఇవ్వనున్నట్టు చెప్పారు. 24 గంటల పాటు ఆలయం తెరిచే ఉంటుందన్నారు. భద్ర దృష్ట్యా 1000 మంది పోలీసులు, అధికారులు ఉంటారని అన్నారు.



మహా శివరాత్రి రోజు సాయంత్రం 4గంటలకు స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి, సాయంత్రం 4.30 గంటలకు కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తామన్నారు. రాత్రి 12 గంటలకు ప్రత్యేక పూజ ఉంటుందని తెలిపారు. సందర్శకులందరూ భారీగా తరలొచ్చి స్వామిని దర్శనం చేసుకోవాలని ఆలయ ఈవో ఎస్ మహేష్ సూచించారు.

# మహాశివరాత్రికి రామప్పలో ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్

**నవతెలంగాణ - ములుగు**



మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని యునెస్కో గుర్తింపు పొందిన వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్పలో కొలువు దీరిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ అన్నారు. సోమవారం శ్రీ రామలింగేశ్వర రామప్ప ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26 నుండి జరిగే జాతరను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతోపాటు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేశామని, నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మహాజాతరను పురస్కరించుకొని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పటు చేశామన్నారు. మూడు రోజులపాటు 24 గంటలు వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారని, జాగారం చేసే వారి కోసం రామప్ప పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సాయంత్రం 5గంటల అనంతరం రామప్ప కట్ట పైకి ఎవరిని అనుమతించొద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. మహాజాతరను పురస్కరించుకొని జిల్లా అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. జాతరకు వచ్చే ప్రజల కోసం వాహనాల పార్కింగ్, మరుగుదొడ్ల ఏర్పాటుతోపాటు స్వచ్ఛమైన మంచినీరు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన క్యూలైన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎం సంపత్‌రావు, ఆర్డీఓ వెంకటేష్, డీఎస్పీ రవీందర్, ఎండోమెంట్ ఈవో శ్రీనివాస్, డీఎంహెచ్ఓ గోపాల్‌రావు, ఎస్ఐ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

- ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి

**నవతెలంగాణ- ములుగు**



ఈనెల 27న జరిగే వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నర్సిరెడ్డి మాట్లాడారు. 2019 మార్చి 22న జరిగిన ఎన్నికల్లో తనను గెలిపించారని, నాటి నుండి నేటివరకు ఉపాధ్యాయుల, అధ్యాపకుల గొంతుకగా సమస్యలన్నింటిపై స్పందిస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో మొదటి పీఆర్సీ ఆలస్యం కాగా పోరాడి 30 శాతం ఫిట్మెంటుతో పీఆర్సీ సాధించామన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికి పిఆర్సి ప్రకారము 30 శాతం వేతనాలు పెంచడానికి, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేయించామన్నారు. ఇలా అనేక రకాల విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేసినట్టు చెప్పారు. సీపీఎస్ రద్దు చేయించి ఓపీఎస్ అమలు చేయించాలని, మండల విద్యాధికారులు, ఉప విద్యాధికారులు, డైట్ లెక్చరర్స్, జూనియర్ లెక్చరర్స్ పోస్టులలో ప్రమోషన్స్ అమలు చేయించాలన్నారు. ఐదు రకాల గురుకులాల సమయ మార్పిడి, హెల్త్ కార్డులు, డిప్యూటీ వార్డెన్ పోస్టుల మంజూరి, 010 ద్వారా జీతాల చెల్లింపు సమస్యల పరిష్కారం,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా జీతాలు, హెల్త్ కార్డులు, ప్రమోషన్స్ ఇప్పించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ పే కేర్ టేకర్ పోస్టు మంజూరి, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత సాధించాలని అన్నారు. గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న పండిట్, పిఇటి పోస్టుల అప్గ్రేడేషన్, సీఆర్టలకు మినిమం బేసిక్ పే, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు పోస్టుల మంజూరి, జూనియర్ కళాశాలలకు నిర్వహణ గ్రాంటు మంజూరి, ఇతర సమస్యల పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి పాటుపడానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్య దర్శి గొప్ప సమ్మారావు, ములుగు జిల్లా అధ్యక్ష ప్రధా న కార్యదర్శులు పోడెం సమ్మయ్య, రెడ్డి వాసుదే వరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల వెంకటస్వామి, జిల్లా కోశాధికారి ములుకల వెంకటస్వామి, టీపీటీఎఫ్ ములుగు అధ్యక్షులు పాల ఉపస్వామి, జిల్లా నాయకులు వీ దిలీప్, రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు జగన్నాథం, ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, స్వామి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## శివరాత్రికి ముస్తాబైన మల్లన్న గుట్ట

- 26 నుంచి 28 నిర్వహణ, ఏర్పాట్లు చేస్తున్న నిర్వహకులు

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని మండలంలోని నాచారం అటవీ గుట్టల్లో వెలసిన శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయం మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. ఈ నెల 26 నుంచి 28 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు చేవూరి దేవరాజ్, చేవూరి శివకుమార్ తెలిపారు. 26న మహాశివరాత్రి కల్యాణోత్సవం, గణపతి నవగ్రహ లక్ష్మీ రుద్ర హోమాలు, హనుమాన్ మూలమంత్రహవనం, 27న శ్రీమల్లిఖార్జున స్వామి పెద్దపట్నం, 28న నైవేద్యం, హారతి కంకనోధ్యాసన, తీర్థప్రసాద వితరణ ఉంటుందని, అత్యధిక సంఖ్యలో సందర్శకులు హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

## చెల్పూర్ శ్రీ సాంబమూర్తి ఆలయంలో ఏర్పాట్లు ముమ్మరం

**నవతెలంగాణ-గణపురం**



మహాశివరాత్రి ఉత్సవంలో భాగంగా ఫిబ్రవరి 26న శివపార్వతుల కళ్యా ణ మహోత్సవంకు చెల్పూర్ గ్రామంలోని శ్రీసాంబమూర్తి శివాలయంలో ప్రత్యేక ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ రాందాసు ప్రభాకర్, వైస్ చైర్మన్ జేట్టి కనకరాజు. కమిటీ సభ్యులతో కలిసి మహాశివరాత్రి శివ పార్వతులకల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ అర్చకులు హరి రఘు శర్మ, సాయిశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు తెలిపారు. జాగా హరణ రోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, భజన, కార్యక్రమం, పాఠశా లల విద్యార్థులతో భక్తి పాటల నృత్యాలు, స్పెషల్ ఇన్విటేషన్ ఆర్కెస్ట్రా పోగ్రా మ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవం తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ, సభ్యులు రాసమడుగు, శాంత లక్ష్మణ్‌రావు, పొనగంటి మొగిలి, పొగాకు గోపి పాల్గొన్నారు.

## శివరాత్రికి ముస్తాబైన పంచాయతన మందిరం

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని మండలంలోని పెద్ద తూండ్ల గ్రామంలోని శ్రీహనుమాత్ సహిత శ్రీమద్రాజరాజేశ్వరి పంచాయాతన మందిరం ముస్తాబు చేస్తున్నారు. 26న శివకల్యాణం అంగరంవైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8.30గంటలకు గణపతి పూజ ప్రారంభం నుంచి రాత్రి 12 గంటల వరకు శివ కల్యాణం శోభాయాత్ర, అర్ధరాత్రి 12 నుంచి ఉదయం 5గంటల వరకు పూజ, జాగరణ ఉంటుందని, అత్యధిక సంఖ్యలో సందర్శకులు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## నరేందర్ రెడ్డిని గెలిపించాలి : కాంగ్రెస్

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు అభ్యర్థించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని తాడిచెర్ల, పెద్ద తూండ్ల, దుబ్బపేట గ్రామాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ పాఠశాలలు, కస్తూర్బా ఆశ్రమ పాఠశాలల్లో కాగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. రాష్ట్ర ట్రేడ్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్ పాల్గొని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతిరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, యూత్ అధ్యక్షుడు క్రాంతి, మాజీ జెడ్పీటీసీ రాజమ్మ, నాయకులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

**నవతెలంగాణ-భూపాలపల్లి**

ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో కాటా రం, భూపాలపల్లి డివిజన్ల పిఒ, ఎపిఒలకు రెండో విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది పోలింగ్ కేంద్రా లకు ముందురోజే చేరుకుని ఓటర్ల జాబితా, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎలక్షన్ సామగ్రిని పరిశీలించుటకు పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. 26న ఉదయం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూ షన్ కేంద్రంలో పోలింగ్ సామగ్రి అందజేస్తామని తెలిపారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని, ఏదేని పొరపాటు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డిఓ రవి, పీఓలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సహకార సంఘం ఎన్నికల్లో ముగ్గురు గెలుపు, ఇద్దరు ఏకగ్రీవం

**నవతెలంగాణ-మహదేవపూర్**



మహాదేవపూర్ గిరిజన సహకార సంఘం ఆధ్వర్యంలో మాడా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డైరెక్టర్ పదవులలో కాల్నేని రాములు, రామినేని వెంకట రాజం, పులిసే సమ్మయ్య ఓట్ల ద్వారా బుచ్చక్క మేకల శంకరమ్మ ఏకగ్రీ వంగా గెలుపొందినట్లు ఎన్నికల అధికారిని శైలజ తెలిపారు. గిరిజన సహకార సంఘం లోని డైరెక్టర్ పదవికి ఏడుగురు ఎన్నికల్లో పాల్గొనగా మహాదేవపూర్ కు చెందిన కాల్నేని రాములుకు 228, పోలంపల్లి గ్రామానికి చెందిన వెంకట రాజం కు 232, కనుకునూరు గ్రామానికి చెందిన పులిసే సమ్మయ్యకు 148 ఓట్లు వచ్చి నట్లు మేకల శంకరమ్మ(సూరారం), కురుసం బుచ్చక్క(బూర్గుడెం) ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. మొత్తం 1086 ఓట్లకుగా 453 ఓట్లు పోలైనట్లు 20 ఓట్లు తిరస్కరించినట్టు తెలిపారు.

## మార్చి 8న లోక్ అదాలత్ : జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

మార్చి 8న నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు తెలిపారు. సోమవారం న్యాయవాదులు, బ్యాంకు, ఇన్సూరెన్సు కంపెనీల మేనేజర్లు, ఆర్‌టిసి సూపరింటెండెంట్‌లతో నేషన ల్ లోక్ అదాలత్ సమన్వయ సమావేశం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశమందిరంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా నారాయణబాబు హాజరై మాట్లాడుతూ... జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ రామచంద్రారావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి అఖిల, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి ప్రియాంక, న్యాయవాదులు వేషాల రవీందర్, సంగేమ్ రవీందర్, రజినీకాంత్, ఇందరపు శివకుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రోబెల్'లో ఆర్ట్స్ క్రాఫ్ట్స్, మడ్ డే వేడుకలు

**నవతెలంగాణ-గణపురం**



మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ హైస్కూల్ లో సోమవారం ఆర్ట్స్, క్రాఫ్ట్ అండ్ మడ్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నర్సరీ పిపి 1, పిపి 2 క్లాస్ విద్యార్థులు పాల్గొని రకరకాల పూలు,పండ్లు, ప్రకృతి, జంతువులు మొదలగు వాటిని ఆర్ట్స్ వేసి ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ ఇలాంటి కృత్యాల వల్ల వారి ప్రతిభ వెలికి తీయొచ్చని అన్నారు. పాఠశాలలో అనేక రకాల కార్యక్రమాల్ని నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నామన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పబ్బ శివ శంకర్‌గౌడ్. డైరెక్టర్లు యాదగిరి. జగన్. తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్


**నవతెలంగాణ-ములుగు**



జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిడబ్ల్యుఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్ డిమాండ్ చేశారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్రశాఖ పిలుపుమేరకు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఈవో అల్లం రాజకుమార్‌కు సమస్య లతో కూడిన వినితిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ మా ట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటే పాత్రికేయుల పరిస్థితి రాష్ట్రం లో దారుణంగా తయారైందని అన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరితో పాత్రికేయుల సమస్యలు అపరిష్కృతంగా ఉండిపోతున్నాయని అన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ దాఖలు చేసి జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే కొత్త విధానం ద్వారా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యో గుల మాదిరిగా ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి అమలు పరచాలన్నారు. కాంట్రిబ్యూషన్ ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ నూతన అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. జర్నలిస్టులపై దాడులను అరికడుతూ ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని సూచించారు. మహిళా జర్నలిస్టులకు రాత్రివేళ ఆఫీసు నుండి ఇంటికి ప్రయాణించేందుకు ప్రయాణ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలన్నారు. పలుచోట్ల జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై నాయకులు కోర్టుకు వెళ్లారని, వారికి స్థలాలు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. టీయూడబ్ల్యూజే(ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ, నాయకులు జలిగపు కిరణ్, గిరిజన జర్నలిస్టు యూనియన్ నాయకులు భూక్యా సునీల మద్దతు పలికారు. టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్రా రఘు వీర్, సామ బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు ఆవుల వెంకన్న, ఎండి రఫీ,గజ్జి రాజేష్, నాగపురి హరినాథ్ గౌడ్, గాదే సుమన్, ఓరుగంటి బిక్షపతి, దొంగరి రాజేందర్, పిట్టల శివతేజ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కె సమ్మక్క

**నవతెలంగాణ - ములుగు**



తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్య క్షురాలుగా ఆ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి కె సమ్మక్క ఏకగ్రీవంగా ఎన్నికైంది. హైదరాబాదులో జరిగిన అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులందరూ సమ్మక్కను రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగాం సమ్మక్క మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు తనపై పెట్టిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సమస్యలపై పరిష్కారానికి పోరాడుతానని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని కోరారు. ప్రమోషన్ పొందిన టీచర్లకు వెంటనే టీచర్ వేతనాలు మంజూరు చేయాలని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే రూ.2లక్షలకు పెంచుతూ జీవో విడుదల చేయాలని అన్నారు.



## నగరేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం

### ఆలయ కమిటీ అధ్యక్షులు సిరికొండ బలరాం

**నవతెలంగాణ- ములుగు**

ములుగు జిల్లా కేంద్రంలో నగరేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి జాగరణ ఉత్సవాలకు ఏర్పాట్లు సిద్ధం చేశామని ఆలయ కమిటీ అధ్యక్షులు సిరికొండ బలరాం తెలిపారు. సంబంధిత కరపత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఆవిష్కరించారు. ఆలయ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా బలరాం హాజరై మాట్లాడారు. ఈనెల 26న మహాశివరాత్రి జాగరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జాగరణ చేసే వారి కోసం ఆలయ ప్రాంగణంలో హనుమకొండ పెండ్యాల జయశ్రీ శిష్య బృందం కూచిపూడి భరతనాట్య ప్రదర్శన, భాగ్యనగర్ పొన్నం రాణా ప్రతాప్ వారు బీట్ బాక్సింగ్ అనుకరణ, శివ రోహిత్ మిమిక్రీ ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గాదం కుమార్, కోత్తపెల్లి బాబురావు, గంగిశెట్టి రాజ్ కుమార్, నేరెళ్ల శంకర్, దుడబోయిన రవి, ఓం ప్రకాష్, భూక్య జోహార్, క ష?కర్ రావు, రవి రెడ్డి, బల్గూరి నవీన్, సల్వాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంభాపూర్‌లో ప్రారంభమైన మహా శివరాత్రి వేడుకలు

**నవతెలంగాణ-తాడ్వాయి**



మండలంలోని పంబాపూర్‌లో మహాశివరాత్రి పురస్కరించుకొని శివాలయం ముస్తాబైంది. సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరడంతో పంబాపూర్‌లోని శివాలయం కిటకిటలాడింది. శివరాత్రి సందర్భంగా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సోమవారం రాత్రి 7గంటలకు జ్యోతిర్ముడి కార్యక్రమం నిర్వహించారు. నేడు సాయంత్రం 4గంటలకు గణపతి పూజ కార్యక్రమం నిర్వహి స్తారు. 26న మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి ఊరేగింపు కార్యక్రమం, సాయంత్రం 5గంటలకు గుట్ట దేవరను వనం నుండి తీసుకొస్తారు. రాత్రి 8 గంటలకు గంగ స్నానాలు, ఒంటిగంట రాత్రికి శివపార్వతుల కళ్యాణం మహా వైభ వంగా జరుగుతుంది. 27న మొక్కులు చెల్లించుకుంటారని ఆలయ ప్రధాన పూజారి నాలి పుల్లక్క, నాలి రవీందర్, వెంకటేశులు తెలిపారు. భక్తులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకుల ఆర్థికసాయం

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన లక్ష్మీపురం గ్రామానికి చెందిన మురహరి కుమారస్వామి కుటుంబానికి ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. గ్రామ కమిటీ అధ్యక్షులు తండా కృష్ణ మాట్లాడుతూ కుమారస్వామి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని అన్నారు. ప్రస్తుతం 50 కేజీల బియ్యం, రెండువేల రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. మరి కొంత సహాయం అందే లా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వాసం వెంకటేశ్వర్లు, లకావత్ జమ్మిలాల్, జాడి హనుమయ్య, జాడి లక్ష్మయ్య, దుర్గం దామోదర్, గజ్జి ప్రభాకర్, జాడి చిన్న సమ్మయ్య, దండుగుల సతీష్, దుర్గం సమ్మయ్య చందర్‌రావు, వెంకటనర్సు, నాగేశ్వర్‌రావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

**నవతెలంగాణ-భూపాలపల్లి**



పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహణపై విద్యా, విద్యుత్, వైద్య, ఆర్టీసీ, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు కొనసాగుతాయని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల కోసం బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్‌కో ఎస్ఈకి సూచించారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, పోలిస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయాశాఖల అధికారులు విధులు నిర్వర్తించాలన్నారు. డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి మధుసూదన్, కలెక్టరేట్ ఏవో ఖాజా మొహినుద్దీన్ పాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతి

**నవతెలంగాణ-వెంకటాపురం**



ఏజన్సీలో వైద్యశాలల్లో వైద్యాధికారులు అందుబాటులో ఉండాలని ఏటూరునాగారం ఐటీడీఏ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా.క్రాంతి అన్నారు.సోమవారం వెంకటాపురం సబ్ సెంటర్ ,ఎదిర ప్రాథమిక వైద్యశాలల్లో ఆయన రికార్డులు పరిశీలించారు.వెంకటాపురం వైద్యశాల్లో ఓ పి వియువరాలను వైద్యాధికారి స్నేహారెడ్డి ని అడిగితెలుసుకున్నారు. వైద్యశాలకు చికిత్స కోసం వస్తున్న గర్భిణీ స్త్రీలు వస్తున్నారని తెలుసుకున్నారు.ఎదిర ప్రాథమిక వైద్యశాలలో మందులు సక్రమంగా ఉన్నాయా అని తెలుసు కున్నారు. రక్త పరీక్ష కేంద్రన్నీ పరిశీలించారు. వైద్యశాల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు.వారికి అందుతున్న వైద్యం పై ఆరా తీశారు. వైద్యశాల్లో వసతులు వివరాలను ఉన్నతాధికారుల ద ష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు తెలిపారు.

## అండర్‌పాస్ బ్రిడ్జిని నిర్మించాలి

- 32వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**నవతెలంగాణ-జనగామ**



బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్ చేస్తూ స్థానిక బాణాపురం సమీపంలో సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 32వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను సీఐటీయూ ఆటోకార్మికరంగం నాయకులు గాదె భాస్కర్ ప్రారంభించారు. ఈ దీక్షలో ఎల్లయ్య, లావణ్యరమాదేవి, ప్రత్యూష, లక్ష్మి, యాదమ్మ తదితరులు కూర్చున్నారు. ఈ సందర్భంగా గాదె భాస్కర్ మాట్లాడుతూ ఈ న్యాయమైన దీక్షలకు ఇక్కడున్న మహిళలను, ప్రజలను చైతన్యం చేసి జిల్లా వ్యాప్తంగా పూర్తిమద్దతు ఉందన్నారు. అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే అనేక ప్రమాదాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల దష్టిలో పెట్టుకొని వెంటనే నిర్మించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రమేష్

**నవతెలంగాణ-కొడకండ్ల**



వేసవికాలం సమీపిస్తున్నందున ప్రజలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి మల్లికార్జునరావు అన్నారు. సోమవారం మండలంలోని ఏడు నూతల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామాలలో ఇండ్లలో పెంచుకున్న కుక్కలకు వీధి కుక్కలకు స్కిన్ పైన కంతులతో ఏర్పడిన దద్దుర్లు సంభవిస్తున్నాయని ఇండ్లల్లో ఉండే పెంపుడు కుక్కల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామంలో ఓ పది పదిహేను మందికి పైగా ప్రజలకు కంతులు రావడంతో స్కిన్ డాక్టర్ సుధీర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆంజనేయులు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి హరికృష్ణ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**నవతెలంగాణ-జఫర్‌గడ్**



హోప్ ఫర్ లైఫ్ ఫౌం డేషన్ హైదరాబాద్ సంస్థ ఫౌండర్ హిమజరెడ్డి ఆధ్వర్యంలో పల్లె రాజిరెడ్డి ఆర్థిక సహాయంతో సోమవారం మండలంలో ఉప్పుగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 33 మంది విద్యార్థులకు రైటింగ్‌ప్యాడ్,పెన్నులు, పెన్సిల్, ఎరేజర్,శార్పనార్ అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పరహత్ కౌసర్, హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు పల్లెరాజిరెడ్డి, గాదెపాకభాస్కర్, ఉపాధ్యాయ బందం వెంకటపతి, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్, కిరణ్ కుమార్, రాధాలక్ష్మి, సరిత, దేవిక, దిలీప్, కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ నియోజకవర్గ అధ్యక్షులుగా టెక్నా

**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**



నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నియోజక వర్గ అధ్యక్షులుగా నంగునూరి టెక్నా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు సంజయ్ ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి బక్క ఏలియా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో నూతన కమిటీని నియమించింది. ఉపాధ్యక్షులుగా సీహెచ్.రాజు, కె.మోజెస్, ముఖ్యకార్యదర్శి టి.ప్రవీణ్, సహాయ కార్యదర్శి ఆర్.కాలేబు, కోశాధికారి కేఎం. మోజెస్, కార్యవర్గ సభ్యులుగా యోబు, యోహాను, సంపత్, రాహేలు బాబు, థామస్, లీగల్ అడ్వైజర్ నల్ల సుకుమార్, గౌరవ అధ్యక్షులుగా నిర్మల్ జ్యోతి, కోర్నెల్, బాలస్వామి, దేవవరం ఎన్నికయ్యారు. క్రైస్తవుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకై పాటుపడతానని పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ప్రముఖుల పరామర్శ

**నవతెలంగాణ-లింగాలఘణపురం**



మండల కేంద్రం చెందిన ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ చీమలపాటి మహేందర్‌జీ తల్లి రాధాబాయి దశదినకర్మ కార్యక్రమానికి సోమవారం ప్రముఖులు హాజరై ఆమె చిత్రపటానికి పూల మాలవేసినివాళులర్పించి కుటుంబ సభ్యులను ప్రముఖులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భాస్కరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ జెడ్పీటీసి లింగాల జగదీష్ చందర్ రెడ్డి, రఘునాథ్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోళ్ల రవిలింగాజీ, మాజీ సర్పంచులు పోకల శివకుమార్ గుప్తా, మహమ్మద్ భాష్మియా, చీమలపాటిమల్లాజీ, తోటకూర రమేష్‌యాదవ్, మినుముల యాదవ రెడ్డి, వెంకట్‌రెడ్డి, మోహన్‌రావు, మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, మరకల వెంకట్ రెడ్డి, భానుజీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ నాయకురాలికి సన్మానం

**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**



అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా, సునీత రావు చేతుల మీదుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకురాలు, రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనికను సత్కరించారు. తెలంగాణ మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు అధికంగా చేయడంపట్ల ఈ సత్కారం దక్కిందని సోమవారం మౌనిక పేర్కొన్నారు. పార్టీ పటిష్టతకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. మహిళా కాంగ్రెస్ శ్రేణులు అభినందనలు తెలిపారు.

## శివరాత్రి బ్రహోత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**



ఈ నెల 26న మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పాలకుర్తి సోమేశ్వరాల యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్‌లో ఆలయ ఈఓ మోహన్‌బాబు, అర్చకులు డీవీఎస్.శర్మ, సూపరింటెండెంట్ వెంకటయ్యలు కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్‌ను శాలువాతో సత్కరించి, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ

**నవతెలంగాణ-పాలకుర్తి**



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేటి నుండి మార్చి ఒకటి వరకు జరిగే శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఏర్పాట్లను సోమవారం వర్ధన్న పేట ఏసీపి అంబటి నర్సయ్య సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్స య్య మాట్లాడుతూ జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏర్పాట్లపై ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. 26న స్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్వం సిద్ధం చేయాలని సూచించారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఏర్పాటుచేసిన క్యూలైన్ల వద్ద పోలీసు బందోబస్తు ఉండాలని తెలిపారు. ఆలయ అధికారులు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, వర్ధన్నపేట సిఐలు గట్ల మహేందర్ రెడ్డి, కే శ్రీనివాసరావు, ఈవో సల్వాది మోహన్‌బాబు, ఎస్సైలు దూలం పవన్ కుమార్, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్, ట్రైనీ ఎస్ఐ రాజేందర్, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డివిఆర్‌శర్మ, దేవగిరి అనిల్, నాగరాజు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలి

**నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్**



ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి ధరణి పెండింగ్ దరఖాస్తులపై తహసీల్దార్ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులలోని వివిధ మాడ్యూల్స్‌లోని అంశాలపై మండలాల వారీగా క్షుణ్ణంగా చర్చించి, ఆయా పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కారించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, నివేదికలు సమర్పించాలని, రోజూవారీ లక్ష్యాన్ని నిర్దేశించుకొని పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసి, వెంటనే పూర్తిచేయాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో గోపీరాం, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో గోపీరాం, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పడిపోతున్న భూగర్భ జలాలు... నెర్రెలుబారుతున్న పంటపొలాలు



- ప్రశ్నార్థకంగా మారిన యాసంగిసాగు
- ఎండిపోతున్న కుంటలు చెరువులు
- అడుగంటుతున్న రిజర్వాయర్లు
- ఆందోళనలో రైతులు ...పట్టించుకోని పాలకులు

**నవతెలంగాణ-జనగామ**

రైతన్న ఆశలు అడివాసలయ్యాయి. గంపెడాశతో వేసిన పంట నెర్రెలు బారుతుంది. రోజురోజుకు ఎండలు మండుతున్నాయి. భూగర్భ జలాలు జిల్లాలో అంతకంతకు పడిపోతున్నాయి. నీళ్ల అందక వేసిన పంటలు ఎండిపోతు న్నాయి. ఎండిన పొలము చూసి రైతన్న దిక్కుతోచని స్థితిలో తల్లడిల్లుతున్నారు. జిల్లాలో చెరువు కుంటలు ఎండిపోయి రిజర్వాయర్ల నీటిమట్టం తగ్గి భూగర్భ జలాలు రోజురోజుకు మరింత పడిపోతున్నాయి. గత సంవత్సరం 2024 జనవరి నెలలో 6.91 మీటర్ల కు భూగర్భ జలాలు పడిపోగా ఈ సంవత్సరం 2025 జనవరినెలలో 7.15మీటర్ల లోతుకు పడిపోయాయి. జిల్లాలోని 12మండలాలలో 769 చెరువులు కుంటలు, వీటికి కింద 49643 ఎకరాల ఆయకట్టు సాగు ఉంది. అలాగే వీటికి తోడుగా 8 రిజర్వాయర్లు ఉన్నాయి. ప్రధానంగా జిల్లాలో గండిరామారం, బొమ్మకూర్, చిట్టకోడూర్, నవాబుపేట, ఆర్ఎస్ ఘన్పూర్, అశ్వరావుపల్లి, కన్నెబోయినగూడెం, వెల్దండ రిజర్వాయర్ల ద్వారా సాగు, తాగునీరు అందుతుంది. కానీ ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలోనే రిజర్వాయర్లలో ఉండవలసిన సరాసరి కనీస నీటి మట్టానికి లోతుకి పడిపోయాయి. దీనికి తోడుగా ఈసారి వర్షాకాలంలో ఒకటి రెండు భారీ వర్షాలు పడి చెరువులు కుంటలునిండాయి.

కానీ తిరిగి మరోసారి పడకపోవడంతో చెరువు, కుంటలో నీరు ఇప్పటికే ఇంకిపోయాయి. గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా జిల్లాలోని రిజర్వాయర్లకు నీరు అందకపోవడంతో రిజర్వాయర్లలోని నీటిమట్టం తగ్గిపోయింది. దీంతో కాలువల్లో నీళ్ల పారక పూర్తిగా ఎండిపోయాయి. గోదావరి నీటి రిజర్వార్లకు రాకపోవడంతో చెరువు కుంటల్లో నీటి చుక్క కనిపించడం లేదు.

### ఎండుతున్న పంట పొలాలు ....

యాసింగిలో వేసిన పంట పొలాలకు నీరు అందగా ఎండిపోతున్నాయి. జిల్లాలో 1.99 లక్షల ఎకరాల్లో వరి మొక్క ఇతర పంటలు సాగు చేయగా వాటిలో 1.66 లక్షల ఎకరాలు వరిపంటను వేశారు. రైతు సంఘాల పరిశీలనలో ఇప్పటికీ 20శాతం పంట పొలాలు ఎండిపోయాయని చెప్తున్నారు. ఇక మార్చి ఏప్రిల్ పరిస్థితి ఆలోచిస్తే రైతన్న అయోమయంలో ఉన్నాడు. ఇప్పటికీ చాలా పొలాలు కనీసం చిరుపొట్ట దశలో కూడా లేకపోవడంతో రైతన్నలను ఆందోళనకు గురి చేస్తుం ది. జిల్లాలోని జనగామ మండలం మరిగడి పంతులు తండాకు చెందిన గుగులోతు ఝాన్సీ అనే మహిళ రైతు రెండు బోర్లపై ఆధారపడి 4 ఎకరాలు పొలం నాటేసింది. ప్రస్తుతం నీటి ఎప్పటికీ ఒక బోరు ఎండిపోయి మరో బోరు పూర్తిగా తగ్గి నీళ్ళు పోస్తుంది. దీంతో ఇప్పటికే ఎకరం పొలం పూర్తిగా ఎండిపోయింది. ఇదే పరిస్థితి జిల్లాలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, తరిగొప్పుల, నర్మెట్ట, జనగామ, రఘునాథ్ పల్లి తదితర మండలాలలోని గ్రామాలలో నెలకొంది.

### రోజురోజుకు పడిపోతున్న భూగర్భ జలాలు

పెరుగుతున్న ఎండలకు రోజురోజు భూగర్భ జలాలు పడిపోతున్నాయి. భూగర్భ జలాల శాఖ అధికారులు చెప్పిన లెక్కల ప్రకారం ఇప్పటికే 7.86 కిలోమీటర్ల లోతులోకి భూగర్భ జలాలు పడిపోయాయి. ఎండల తీవ్రత ఇలాగే కొనసాగితే మరింత లోతుకు భూగర్భ జలాలు పడిపోయే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన చెందుతున్నారు.

**రిజర్వాయర్లలో నీటిమట్టం వివరాలు (క్యూబిక్ మీటర్లలో)**

| రిజర్వాయర్లు | సామర్థ్యం | ప్రస్తుత నీటిమట్టం | శాతం |
|---|---|---|---|
| గండిరామారం | 400 | 260 | 65.07 |
| బొమ్మకూర్ | 198 | 83 | 42.07 |
| చిటకోడూర్ | 300 | 211 | 70.30 |
| నవాబుపేట | 550 | 149 | 27.15 |
| ఆర్ఎస్ ఘన్పూర్ | 1570 | 611 | 38.91 |
| అశ్వరావుపల్లి | 740 | 267 | 36.08 |
| కన్నెబోయినగూడెం | 120 | 11.59 | 9.66 |
| వెల్దండు | 150 | 70 | 46.67 |

### పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు



నీళ్ల లేక వరి పంటలు ఎండిపోయే పరిస్థితి ఉంది. ఇప్పటికీ ఎకరం పొలం ఎండిపోయింది. ఎకరానికి రూ. 30,000 కు పైగా పెట్టుబడి ఖర్చు వచ్చింది. రూ.1.30 లక్షలు పెట్టుబడికి ఖర్చవుతుంది. ఎండిపోగా మిగిలిన పంటకు పెట్టుబడి ఖర్చులో సగం డబ్బులు కూడా వచ్చే పరిస్థితి లేదు.

**- గుగులోతు ఝాన్సీ, మహిళా రైతు**

### ఆత్మహత్యలే శరణ్యం



నీళ్ల అందక వేసిన వరి పంటలు ఎండిపోతున్నాయి.పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలే శరణ్యమయ్యే పరిస్థితిఉంది. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.

**- జే.రమేష్, చిల్పూరు**

### చెరువుకుంటలను నింపాలి ...



జిల్లాలో చెరువు కుంటలు ఎండిపోయాయి. జిల్లాలోని రిజర్వాయర్లో నీటిమట్టం తగ్గి కాలువల ద్వారా చెరువుకుంటలకు నీళ్ల వచ్చే పరిస్థితి లేదు. దీంతో రైతులు యాసంగిలో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. గోదావరి ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలోని రిజర్వాయర్లు నింపి చెరువుకుంటలకు నీళ్ల వదిలిపెట్టాలి. దీంతో నీటిమట్టం పెరిగి బోరు మోటర్లు ఎండిపోయే ప్రమాదం తగ్గుతుంది. లేకుంటే వేసిన వరి పంట ఎండిపోయి పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉంది. జిల్లాలోని చెరువు కుంటలు నింపేందుకుగాను జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే ఎంపీలు చొరవ తీసుకోవాలి.

**- భూక్య చందునాయక్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**

### భూగర్భ జలాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి



జిల్లాలోని భూగర్భ జలాల పై రైతులు అవగాహన కలిగి ఉండాలి. భూగర్భ జలాలకు అనుకూలంగా పంటల మార్పిడి వేయడానికి రైతులు ముందుకు రావాల్సిన అవసరం ఉంది. వరి నాట్లు వేయడం ద్వారా అనేక అధిక వాటర్ కావడంతో భూగర్భ జలాలు తగ్గుతున్న ప్రమాదం ఏర్పడుతుంది. 2025 జనవరి నాటికి జిల్లాలో భూగర్భ జలాల సరాసరి 7.26 మీటర్ల లోతుకు పడిపోయాయి. అత్యధికంగా జిల్లాలోని రఘునాథపల్లి ఇబ్రహీంపురంలో 14.93 మీటర్ల లోనికి పడిపోయాయి. ఇదే పరిస్థితి కొనసాగితే మే నెల వరకు జిల్లా సరాసరి 10 మీటర్ల లోతుకు పడిపోయే ప్రమాదం ఉంది. గోదావరి జలాల ద్వారా గాని లేదా వర్షాలు కురిస్తే భూగర్భ జలాల పెరిగే అవకాశం ఉంటుంది.

**-ఎం.అశోక్, భూగర్భ జలాల శాఖ జిల్లా అధికారి**

# పారదర్శకంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

- పోలింగ్ విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి
- పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లకు శిక్షణ
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**



వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, తహసీల్దార్ లకు రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని (12) పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు అన్ని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ లు సందర్శించి, మూత్రశాలలు, విద్యుత్, ఫర్నిచర్, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటయ్యేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను నిర్వహించాలన్నారు. ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలని, ఎన్నికల రోజు ముందు (ఈ నెల 25న) ఉదయం 11 గంటలకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తోన్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో చేరుకొని, తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని సరిచూసుకొని, ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ గుర్తింపు కార్డులలోని చివరి 4 అంకెలను సంబంధిత ఫార్మ్ లలో అధికారులు నమోదు చేయాలన్నారు. మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమ చేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు సంబంధించి.. 18 సంవత్సరాలు నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధిత ధవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకోసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో తమ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ఏజెంట్ లను ఫార్మ్ 10 ద్వారా పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని, ఫార్మ్ 16, పేపర్ సీల్ అకౌంట్, పీఓ డైరీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, బ్యాలెట్ బాక్స్ సీలింగ్ అనేది అత్యంత ప్రాధాన్యమైందని, సీలింగ్ విధానాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వెల్లడించారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకుముందు ఎన్నికలకు ముందు, పోలింగ్ సమయంలో, పోల్ తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫార్మ్ లతో పాటు నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించి, వారిచే సాధన చేయించి, అవగాహన కల్పించారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ లు నివృత్తి చేశారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తికి సాగునీరు అందించడమే లక్ష్యం : ఝాన్సీరెడ్డి



**నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్**

రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు పండిస్తున్న ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే తమ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జీ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి వెళ్లే కెనాల్ పనులపై త్వరితగతిన చేపట్టి, సాగునీరు అందించాలని ఆదేశానుసారం రఘునాథపల్లి మండలం శ్రీమన్నారాయణపురం గ్రామంలోని కెనాల్ క్లీనింగ్ పనులు ప్రారంభించాలని సూచించారు. అక్కడినుండి కెనాల్ ద్వారా సాగునీరు లింగాల ఘనపూర్ మండలం నవాబుపేట రిజర్వాయర్ కి చేరుతుంది. తర్వాత దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాలకు కూడా సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులను పర్యవేక్షించేందుకు సోమవారం పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మండల నాయకులతో కలిసి ఆపనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే యశస్విని అధికారులతో మాట్లాడిన విషయం తెలిసిన కొందరు కావాలనే కెనాల్ పనులవద్దకు చేరుకొని అధికారులతో మాట్లాడినట్టు ఫోజులు కొడుతున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్నపుడు రైతులను ఎన్నడూ ఆదుకోని, సాగునీటి సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు చెయ్యలేని పనులను అధికారులతో మాట్లాడి చేపిస్తున్నానని చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఇకనైనా చేయని పనులు చెప్పుకొని పబ్బం గడపకుండా, ప్రజల్ని మోసం చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, నాయకులు భూమ రంగయ్యతో పాటుగా, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కనీస మద్దతు ధరకే ఎరువులను విక్రయించాలి

- అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు
- స్టాక్ నిల్వ బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**నవతెలంగాణ-జనగామ**

కనీస మద్దతు ధరకే ఎరు వులను విక్రయించాలి అని జి ల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కావేరి ఫెర్టిలైజర్స్, సాయిరాం ఫెర్టిలైజర్స్, జేకేఎస్ అగ్రిమాల్‌లను లిజిల్లా కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎరువుల విక్రయాలు, రైతుల కొనుగోలు వివరాల రిజిస్టర్లను తనిఖీ చేసి, రోజువారీ విక్రయాల గురించి ఆరాతీశారు. రైతులకు కొనుగోళ్ల బిల్లులను తప్పనిసరిగా అందించాలన్నారు. అన్నిరికార్డులను ఎప్పటికప్పుడు సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. కనీస మద్దతు ధరకే ఎరువులను విక్రయించాలని స్పష్టం చేశారు. అధిక ధరలకు అమ్మితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలను పరిశీలించి, నకిలీ విత్తనాలను అమ్మరాదని, రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు. స్టాక్ నిల్వచేసే గోదామును పరిశీలించి, యూరియాబస్తాలు, ఇతర ఎరువుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టాక్ నిల్వలకు సంబంధించి వివరాలను బోర్డుపై ఖచ్చితంగా ప్రదర్శించాలన్నారు. సాయిరాం ఫెర్టిలైజర్స్ లో స్టాక్ డిస్ప్లే బోర్డు లేనందున యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆ దుకాణంపై జరిమానా విధించాలని డీఏఓను ఆదేశించారు.

అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి ఎలాంటి ఎరువులను ఉపయోగిస్తు న్నారు?, అధిక ధరలకు విక్రయిస్తున్నారా..? వంటి విషయాలను అడుగగా.. నాణ్యమైన ఎరువులను ఉపయోగిస్తున్నామని, కనీస మద్దతు ధరకే విక్రయిస్తున్నామని రైతులు కలెక్టర్‌కు వివరించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఏఓ రామారావునాయక్, ఏడీ బీనా, ఇతర సంబంధిత అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సావాల ఏర్పాట్లు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

**నవతెలంగాణ-బచ్చన్నపేట**



భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖభారీ బందోబస్తు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. సోమవారం మహాశివరాత్రి జాతర ఉత్సవాల ఏర్పాట్లను మండలం కొడవటూరు సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో ఏపీసీ పండరి నితిన్ చేతన్‌తో కలిసి పరిశీలించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి వంశీ ఆధ్వ ర్యంలో తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ ప్రదేశాలు శానిటేషన్ పనులను సమీక్షించారు.కళ్యాణమండపం ప్రదేశాన్ని పరిశీలిస్తూ శివ కళ్యాణం వైభవంగా నిర్వ హించేందుకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీ పాలతో అలంకరించాలన్నారు. అంతకుముందు శ్రీ సిద్దేశ్వర స్వామిని అధికా రులు దర్శించుకోగా ఆలయ పండితులు ఆశీర్వచనం అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరామ్, తహసిల్దార్ ప్రకాష్ రా వు, సీఐ, దేవస్థానం చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
మంగళవారం ఫిబ్రవరి 25, 2024 www.navatelangana.com



## నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**నవతెలంగాణ-గూడూరు**

టీఎస్ యుటిఎఫ్ నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎం సిపిఐ(యు) పార్టీ జిల్లా సహాయక కార్యదర్శి నూకల ఉపేందర్ కోరారు. సోమవారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంకటకం బుచ్చి రామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) పార్టీ మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న టీఎస్ యుటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి ఎంసిపిఐ(యు)పార్టీ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఉమ్మడి మూడు జిల్లాల ఉపాధ్యాయులు నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ( యూ) పార్టీ గూడూరు మండల కార్యదర్శి బంధాల వీరస్వామి, కటకం బుచ్చిరామయ్య,గుండ గాని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు



## పదో తరగతి గ్రాండ్ టెస్ట్ పరీక్షల పరిశీలన

**- జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్‌రెడ్డి**

**నవతెలంగాణ-తొర్రూరు**

మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్రూర్‌లో మహబూబాద్ డీఈవో ఏ రవీందర్‌రెడ్డి,ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య సోమవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న గ్రాండ్ టెస్ట్ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా తొరూర్ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులు రాస్తున్న పరీక్షలను పరిశీలించారు. ఈ గ్రాండ్ టెస్టులో పాల్గొనే విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణులు కావాలని, 10జీపీఏ సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిల్లా లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ

**తొర్రూరు డీఎస్పీ కృష్ణకిషోర్**

**నవతెలంగాణ-పెద్దవంగర**

ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తొర్రూరు డీఎస్పీ కృష్ణకిషోర్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ.. భద్రత విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట తొర్రూరు సీఐ గణేష్, ఎస్సై క్రాంతి కిరణ్, మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**నవతెలంగాణ-పెద్దవంగర**

మండల కేంద్రానికి చెందిన రాపోలు శ్రీనివాస్ ఇటీవల జరిగిన ఓ ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు. సోమవారం ఆయనను కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు సంకెపల్లి రవీందర్‌రెడ్డి పరామర్శించి, రూ.5000 ఆర్థికసాయం అందించారు. కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సీతారాం నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోనగిరి లింగమూర్తి, కాలేరు కర్ణాకర్, తిరుమల్ రెడ్డి, నరేష్, యాకన్న తదితరులు ఉన్నారు.




## బీటి రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేయాలి

**నవతెలంగాణ-బయ్యారం**

మండలంలోని చోక్లాతండా నుండి వెంకట్రాంపురం మీదుగా బయ్యారం మండల కేంద్రానికి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందిగిరి వెంకటేశ్వర్లు మాట్లాడారు. బిటి రోడ్డు మంజూరై పనులు ప్రారంభించి సుమారుగా ఐదు నెలలు కావస్తున్నా, నేటి వరకు రోడ్డుకు ఇరువైపుల మట్టి పనులు అరకొరగా చేసి, రోల్ రింగ్ పనులు కూడా చేయకుండానే రోడ్డుపై ఉన్న బీటీని తొలగించినందున రోడ్డుపై దొడ్డు కంకర ఉండడం వలన ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రస్తుతం ఉన్న బిటి రోడ్డును తొలగించి రెండు నెలలు కావస్తుందని, నేటికీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. సదరు కాంట్రాక్టర్ మాత్రం సాకులు చెబుతూ ఏమి పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నాడని వారన్నారు. ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డ ప్రజా ప్రతినిధులు, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎం. యాకన్న, తుడు వీరభద్రం, ఎన్. రాకేష్, డివిజన్ నాయకులు రామగిరి బిక్షం, రామచంద్ర మురళి, ఏపూరి వీరభద్రం, బొల్లం సోమక్క, గుడిబోయిన రమేష్, గుగులోత్ భద్ర, హుస్సేన్, చందు, శోభన్, గోగుల సాయి, అజ్మీర రాజు, రాము, రామారావు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

**నవతెలంగాణ-తొర్రూరు (దంతాలపల్లి)**

దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం దంతాలపల్లి, నరసింహులపేట మండలాల పరిధిలో జరిగిన వైద్య ఆరోగ్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గుండాల మురళీధర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రెండు మండలాలలో అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తుల నుండి తెమడ సేకరించి జరిపే పరీక్ష యాక్టివ్ కేస్ ఫైండింగ్ క్యాంపును సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో టీబీ వ్యాక్సిన్ కూడా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. టీబీ వ్యాక్సిన్ కొనసాగించడానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఆశాకార్యకర్తలు, టీబీ నోడల్ పర్సన్‌ను టార్గెట్స్, జనవరి నుండి చేసిన క్యాంపు వివరాలపై



వైద్యాధికారి డాక్టర్ చైతన్యను పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి ఆశ తప్పకుండా ప్రతి నెల నలుగురికి పరీక్ష విధిగా చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఎస్ సాయికృష్ణ, టీబీ నోడల్ పర్సన్ చలపతిరావు, ఆశాలు, వైద్య సిబ్బంది రెండు మండలాలలోని అనుమానిత వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య**

**నవతెలంగాణ-మహబూబాబాద్**

వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన శాసనాన్ని తీసుకురావాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా సమగ్ర చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వంగూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని పెరమాండ్ల జగన్నాథం భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య మాట్లాడుతూ సమగ్ర శాసనం కోసం దేశవ్యాప్తంగా ఎంతో కాలంగా పోరాడుతున్నది కార్మిక సంఘం నాయకులు సమగ్ర శాసనంపై ఒక చిత్తుప్రతిని ప్రవేశ పెట్టారని తెలిపారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని పరిశీలిస్తామని చెప్పి చట్టం చేయకుండా కాలయాపన చేసిందని, 1974లో కేరళలో వామపక్ష పార్టీల కృషి వల్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. గ్రామాలలో రిజిస్టర్ ద్వారా వ్యవసాయ కార్మిక పేరు నమోదు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 57ఏండ్లు నిండిన ప్రతి కార్మికుడికి



రూ.5000 పెన్షన్ ఆరోగ్య బీమా స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం, సంక్షేమానికి ప్రత్యేక లేబర్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్, బాణాల రాజన్న, సహాయ కార్యదర్శి చేపూరి గణేష్, జిల్లా నాయకులు గొడిశాల వెంకన్న, ఉప్పునపల్లి శ్రీనివాస్, గొల్లపెల్లి కృష్ణ, తగరం తిరుపతి, గుండాగాని మధుసూదన్, చింతల బిక్షపతి, జక్కుల లింగన్న, లింగోజు బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.



## రంగన్నకు సీపీఐ(ఎం) నేతల పరామర్శ

**నవతెలంగాణ మహబూబాబాద్**

ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద ఫిజియోథెరపీ చేయించుకుంటున్న మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ వార్డ్ కౌన్సిలర్ చౌడవరపు రంగన్నను ఆయన ఇంటి వద్ద సోమవారం సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పరామర్శించారు. రంగన్న ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మనోధైర్యంతో ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గునిగంటి రాజన్న, దుడ్డెల రామ్మూర్తి పాల్గొన్నారు.

# నర్సిరెడ్డిని గెలిపించి ఓటర్ల ఆత్మగౌరవాన్ని కాపాడాలి

**యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి,**
**టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్**

**నవతెలంగాణ-మహబూబాబాద్**

ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ కోరారు. సోమవారం మహబూబాబాద్ జిల్లాలోని నలంద డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి పరులకు, అవకాశవాదులకు ఈ నియోజకవర్గంలో స్థానం లేదని నిరూపించాలన్నారు. నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని అన్నారు. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు. నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని, పండితులు, పీఈటీలు సహా వేలాదిమంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని అన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్ల రూపాయలు మంజూరు చేయించారని తెలిపారు. గత ప్రభుత్వ నియంతత్వానికి వ్యతిరేకంగా యుయస్పీసి ఆధ్వర్యంలో ఉదతంగా పోరాడామని, కేసులను, నిర్బంధాలను ఎదుర్కొని ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందని, లేదంటే పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని



స్పష్టం చేశారు. నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కేజీబీవీల్లో అమలు కావట్లేదని అన్నారు. రెండేండ్లుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్, జీఎల్‌ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఈకుబేర్ లో పెండింగ్ ఉన్నాయని అన్నారు. రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సర్వీసు నిబంధనలు రూపొందించి డీఈఓ, డిప్యూటీ ఈఓ, ఎంఈఓ, డైట్, బీఈడీ కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని అన్నారు. గురుకులాల పని వేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, కేజీబీవీ ఉద్యోగులకు పేస్కేల్ ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నలంద కళాశాల కరస్పాండంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ ., టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాషి రమేష్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ మురళీ కృష్ణ, షేక్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను పట్టించుకోని పర్సంటేజీల ప్రభుత్వం

**జిల్లాలో ప్రాజెక్టులు, చెరువులకు మరమ్మతులు కరువు**
**సీతారాంతండా ప్రత్యేక కాలనీ హామీ నెరవేర్చలేదు**
**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**నవతెలంగాణ-మహబూబాబాద్**

ప్రజలను పట్టించుకోని పర్సంటేజ్‌ల ప్రభుత్వం కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డి అనిజాగతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లాలో ఒక్కొక్క మున్సిపాలిటీ కేసీఆర్ రూ.25కోట్లు ఎస్డిఎఫ్ నిధులు కేటాయించి పనులు చేపట్టారని, పనులు ప్రారంభించినప్పటికీ నేటికీ బిల్లులు చెల్లించడం లేదని, సర్పంచులు అప్పులు చేసి పనులు చేసినప్పటికీ బిల్లులు చెల్లించడం లేదని, ఏ బిల్లు కావాలన్నా 10శాతం పర్సంటేజ్ అడుగుతున్నారని విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వచ్చిన వరదలకు నష్టపోయిన చెరువులు, కుంటలు, ఆకేరు, మున్నేరు, పాలేరు వాగుల చెక్ డ్యామ్‌లకు, ప్రాజెక్టులకు, కొట్టుకుపోయిన చెరువులకు మరమ్మతులు చేయలేదని విమర్శించారు. భారీ వరదల మూలంగా పంట పొలాలలో ఇసుక మేటలు వేసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వాటిని నేటికీ తొలగించ లేదని అన్నారు.ఉచిత బస్సు



హాస్యాస్పదంగా మారిందని విమర్శించారు. ఉచిత బస్సు ఎక్కిన మహిళల ఆత్మగౌరవం దెబ్బతింటుందని, కూర్చోడానికి సీట్లు లేవన్నారు. మరిపెడ మండలంలో కొట్టుకుపోయిన సీతారా తండా ప్రజలకు ప్రత్యేకంగా కాలనీ కట్టిస్తానని, రోడ్లు వేయిస్తానని చెప్పి నేటికీ పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, సత్యవతిరాథోడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, శంకర్‌నాయక్, చంద్రావతి, మాజీ జెడ్పీ చైర్మన్ బిందు, నాయకులు మారినేని వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం నిర్మించాలి

**రైల్వే కన్ స్ట్రక్షన్ ఏడీఈకి వినతి**

**నవతెలంగాణ-మహబూబాబాద్**

కొత్తగా వేస్తున్న మూడో రైల్వే లైన్‌కు నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు రైల్వే నిర్మాణ పనుల పర్యవేక్షణలో భాగంగా మానుకోటకు వచ్చిన రైల్వే కన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ గంటా శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ రైల్వే మూడో లైన్‌కు మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో నాలుగో ఫ్లాట్ ఫారం తప్పనిసరిగా నిర్మించాల్సిందేనని పునరుద్ఘాటించారు. ప్రస్తుతం ఉన్న రెండు ఫ్లాట్ ఫారాలకు అదనంగా నాలుగో ఫ్లాట్ ఫారం నిర్మించకుంటే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. శ్రీనివాస్ టాకీస్ వైపు కేవలం 120మీటర్ల బేటీ ఫ్లాట్ ఫారం మాత్రమే నిర్మించి, దీనికి ఫుట్ ఓవర్ బ్రిడ్జి ద్వారా మూడో నంబర్ ఫ్లాట్ ఫారంపై రైలు ఎక్కాల్సి ఉంటుందని అన్నారు. వరంగల్ తరహాలో పూర్తిస్థాయి ఫ్లాట్ ఫారం ఉంటేనే పిల్లలు, వృద్ధులు, గర్భిణులకు ఇబ్బందులు తలెత్తవన్నారు. రెండునిమిషాలు ఆగే ట్రైన్ ఎక్కాలంటే చివరి సెకన్లలో అయినా ఎక్కే అవకాశం కేవలం నాలుగో ఫ్లాట్ ఫారం ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ట్రైన్ వస్తే



శ్రీనివాస్ టాకీస్ ఏరియాలో విపరీతమైన రద్దీ ఉంటుందని, అదనపు ఫ్లాట్ ఫారం వస్తే ఆఫీసర్స్ క్లబ్ దగ్గర కూడా ఒక గేటు పెడితే ఫలితం ఉంటుందన్నారు. ముస్ముందు మరిన్ని రైళ్లు ఆగే అవకాశం ఉన్నందున ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అమృత్ భారత్ స్టేషన్‌గా ఉన్న మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌కు నాలుగో ఫ్లాట్ ఫారం ఉంటేనే పరిపూర్ణంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు సోమారపు వీరస్వామితో పాటు రైల్వే అధికారులు కోడారి రాధాకృష్ణ, రణదీర్ తదితరులు ఉన్నారు.



## కల్వకుంట్ల కవితక సుడిగాలి పర్యటన

**మరిపెడలో ఘన స్వాగతం పలికిన నేతలు**

**నవతెలంగాణ-మరిపెడ**

తెలంగాణ జాగతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. సోమవారం మరిపెడ,దంతాలపల్లి, రంజాపురం, చిల్లంచర్లలో పర్యటించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ విప్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎంపీ మాలోతు కవిత ,మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మాజీ జెడ్పి వైఎస్ నూకల వెంకటేశ్వరరెడ్డి, పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. కల్వకుంట్ల కవిత మరిపెడకు రావడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకుంది. మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో జాగతి సభ్యురాలు మాధవి గహప్రవేశం సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కవిత అనంతరం మరిపెడ మండల కేంద్రం మీదుగా మానుకోటకు చేరుకున్నారు. ఈ క్రమంలో గ్రామాలు పట్టణంలో గులాబీ శ్రేణులు ఆమెకు అడుగున అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవిత ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగి పోయారు.



## బీసీ ల ఆశయాలను సాధిద్దాం

**- మెపా రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకష్ణ ముదిరాజ్**

**నవతెలంగాణ-మరిపెడ**

నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదాన్ని బలపరిచి సుందర్ రాజ్ యాదవ్ గెలుపు కోసం కృషి చేద్దాం అని (మెపా)- ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకష్ణ ముదిరాజ్ అన్నారు. సోమవారం నాడు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో సింగారపు రామకష్ణ ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులను కలిసి బీసీ బిడ్డ విద్యావేత్త తెలంగాణవాది సుందర్ రాజుయాదవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు, సీరియల్ నంబర్ 19లో వేసి గెలిపించాలని కోరారు. అనంతరం మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి ముమ్మర ప్రచారాన్ని చేసినట్లు,సుందర్ రాజు యాదవ్ గెలుపే బీసీల గెలుపు అని,చట్టసభల్లో బీసీల ప్రాధాన్యత అవసరమనీ, బీసీవాదాన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మెపా అధ్యక్షులు దుండి అశోక్, ప్రధాన కార్యదర్శి జెట్టి యాకయ్య, మహేష్ రమేష్, ప్రశాంత్, శ్యామ్ లతో పాటు పలు ప్రైవేట్ ,స్కూల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డిపో ఆకస్మిక తనిఖీ

**- కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుసురో సహకాన్**

**నవతెలంగాణ తొర్రూరు**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తొర్రూరు డిపోను

సోమవారం కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుస్రో సహకాన్, వరంగల్ రీజినల్ మేనేజర్ డి .విజయ భాను, డిప్యూటీ ఆర్ ఎం మాధవరావు తొర్రూర్ డిపోను వార్షిక పర్యవేక్షణలో భాగంగా సందర్శించినారు. డిపోలోనీ పలు సెక్షన్లను, రికార్డులను పరిశీలించినారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ డిపో మేనేజర్ వి పద్మావతి,కరీంనగర్ జోన్ సీఐ బోయజ్ కుమార్, ఎం.ఎఫ్ విజయ్ కుమార్, ఎస్‌టిఐ రజిత పాల్గొన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## బీసీ మ్యానిఫెస్టో పుస్తక ఆవిష్కరణ

**నవతెలంగాణ-బయ్యారం**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళ పేదవర్గాల సామాజిక ఉద్యమకారుడిగా, ఉద్యమాల ఉపాధ్యాయుడిగా, అందరికీ సుపరిచితమైన సాంబశివరావు 78వ జయంతి వారోత్సవాలను పురస్కరించుకుని, బిసి వాద సిద్ధాంత అవగాహనతో కూడిన సామాజిక న్యాయ కార్యాచరణ ప్రణాళిక అయిన బీసీలు సగం, బీసీలకు సగం వాటా అనే శీర్షికతో రచించిన, బీసీల సిద్ధాంత గ్రంథం బీసీ మ్యానిఫెస్టో పుస్తకాన్ని సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ..తెరమరుగైన ఇంతటి గొప్ప పుస్తకాన్ని వారి జయంతి సందర్భంగా ముద్రణలోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలతో బీసీ నాయకులు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మద్దినేని గుట్టయ్య, మాజీ ఉప సర్పంచ్ కత్తి రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు నెమలి బిక్షపతి, సీపీఐ(ఎం) నాయకులు యాకుబ్, గండు సురేష్, కీర్తి ఉదయ్, సింగ్ రామనర్సయ్య, ఏనుగుల శ్రావణ్, గండు నరేష్, శ్రీను పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం ఫిబ్రవరి 25, 2025



## చిన్నకాళేశ్వరం భూసేకరణ కోసం గ్రామ సభలు



నవతెలంగాణ-మహదేవపూర్

చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా వీరాపూర్ చెరువు విస్తరణ కోసం జాదరావుపేటలో ప్రతిపాదిత 0-11 గుంటల భూమి, వీరాపూర్‌లో 22 ఎకరాల4గుటల భూమి సేకరణపై సోమవారం గ్రామసభలు నిర్వహించారు. ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ అధికారి కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, కాటారం తహసీ ల్దార్ నాగరాజు, సంబంధిత అధికారుల బృందం పాల్గొని ప్రాథమిక నోటిఫికేషన్ చదివి వినిపించారు. దీంతో పాటు, ప్రాజెక్ట్ ప్రభావిత రైతుల నుండి అభ్యంతరాలు స్వీకరించారు. రైతుల అభ్యంతరాలను పరిశీలించి, చర్యలు తీసుకునేలా పలు సూచనలు చేశారు.

## చంద్రుపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరం, అన్నారం సబ్ సెంటర్ పరిధి చంద్రుపల్లి గ్రామంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 33మందిని పరీక్షించి, పలువురికి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ నీరజ, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏఎన్ఎం విజయ,ఆశ వర్కర్స్ జరీనా, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పులి జాడేదీ ?

### అనవాళ్లు కోసం అధికారులు జల్లెడ

### అవుది న్యాచురల్ డెత్ ఎనిమల్ ట్రాకర్ నిర్ధారణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం,మహదేవపూర్ రేంజ్ పరిధిల్లో పక్షం రోజులుగా పులి సంచారం చేస్తున్నట్లుగా, రోజుకో ప్రాంతంలో ఆనవాళ్లు వదిలేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేసిన సంఘటన తెలిసిందే.అయితే ఆదివారం మండలంలో తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కాపురంపల్లిలో చెరువు శిఖం ఆవరణలో పార్వతి రఘుపతి అనే రైతుకు చెందిన అవును పులి హత మార్చిందనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో కొయ్యూర్ రేంజర్ రాజేశ్వర్ రావు,తాడిచెర్ల సెక్షన్ అధికారి గొడుగు లక్ష్మన్ అధ్వర్యంలో మహదేవపూర్ నుంచి ఎనిమల్ ట్రాక్టర్‌ను పిలిపించి మొత్తం 12 మంది ఫారెస్ట్ అధికారులు సోమవారం ఆవు చనిపోయిన ప్రాంతం నుంచి నాలుగైదు కిలోమీటర్ల మేర పులి ఆనవాళ్ల కోసంగాలింపు చర్యలు చేపట్టారు. ఎక్కడా పులి సంచారం చేసినట్లు పాదముద్రల ఆనవాళ్లు కనిపించలేదని అధికారులు తెలిపారు. చనిపోయిన అవుపై పులి పంజాతో దాడిచేసినట్లు కళేబరంపై ఎలాంటి గాయాలు, రక్తపు మరకలు లేవని, అది సహజ మరణమే కావచ్చని, ఆవు నిండు సూడిది కావడంతో ప్రమాదవశాత్తు మరణించిన నేపథ్యంలో అడవుల్లోని మరియే జంతువులైన గొంతును కోరుకవచ్చని ఎనిమల్ ట్రాకర్ తోపాటు అటవీశాఖ అధికారులు భావిస్తున్నారు.

## అదృశ్యమైన మహిళ అనుమానాస్పద మృతి

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం గరిమెళ్ళపల్లి పంచాయతీ పరిధి బోయినపల్లికి చెందిన వృద్ధురాలు సురపాక వీరమ్మ నాలుగు రోజుల క్రితం పని మీద గరిమెళ్ళపల్లికి వెళ్లి ఆమె వ్యవసాయ బావిలో శవమై కనిపించింది. బోయినపల్లి గ్రామానికి చెందిన వీరమ్మను గుర్తుతెలియని వ్యక్తులు ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని దొంగలించి ఆమె చేతులు వెనక్కి కట్టి గోనె సంచిలో పెట్టి బావిలో పడేశారు. నాలుగు రోజులుగా కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకి తెలియలేదు. ఈ క్రమంలో వ్యవసాయ బావిలో దుర్వాసన రావడంతో అక్కడున్న వ్యక్తులు చూసి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఆమె మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించారు. ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభ రణాలు, కడాలు కనిపించకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తులు ఇది చేసి ఉంటారని ఎస్ఐ సుధాకర్ తెలిపారు. వీరమ్మ కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## బాధితులకు మొబైల్స్ అందజేత

నవతెలంగాణ-చిట్యాల



ప్రజలు ఎవరైనా అవసరం నిమిత్తం బయటికి వెళ్లినప్పుడు బాధితులు మొబైల్ ఫోన్స్ పడిపోయినప్పుడు విధిగా పోలిస్ స్టేషన్‌లో అప్పజెప్పాలని చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ కోరారు. ఇటీవల పోగొట్టుకున్న మొబైల్స్‌ను తిరిగి బాధితులకు పోలిస్ స్టేషన్ లో సోమవారం ఎస్ఐ శ్రవణ్ కుమార్‌తో కలిసి అందజేశారు. మం డలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన బరస్ రెడ్డి 3 నెలల క్రితం తన మొబైల్‌ను, చిట్యాల మండల కేంద్రానికి చెందిన గోల్కొండ సతీష్ నెల క్రితం తన ఫోన్‌ను పోగొట్టుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు తిరిగి అందజేశారు. అనంతరం కానిస్టేబుల్ లాల్ సింగ్‌ని అభినందిం చారు.

## ఆలయ అభివృద్ధికి సంజన్ తిరుపతిగౌడ్ విరాళం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయానికి సోమవారం దూలం సంజన తిరుపతి గౌడ్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విరాళం అందించారు. మండల కేంద్రం కి చెందిన వీరు శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి కొరకు రూ.10,016 ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన గౌడ్ కు అందించారు. అనంతరం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్. బండారు శంకర్, బటిక స్వామి, దయ్యాల భద్రయ్య, మాదాసు అర్జున్, బూర రాజగోపాల్, మాదాసు మొగిలి, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన, మేడిపల్లి నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి పరామర్శించి 25 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొండ గొర్ల అశోక్, సీనియర్ నాయకులు చకినాల రాజయ్య, సుగుణాకర్‌రావు, బోల్లెద్ల వెంకటయ్య, మారుపాక రాజేంద్రప్రసాద్, గుండాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మండల నాయకుల ఆశీర్వచనాలు

నవతెలంగాణ-టేకుమట్ల

భూపాలపల్లి జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షులు మాడ హరీష్ రెడ్డి డాక్టర్ ప్రత్యూష రెడ్డి వివాహం సోమవారం ఘనంగా జరిగింది. బీఆర్ ఎస్ మండల నాయకులు సట్ల రవిగౌడ్, ఆకునూరి తిరుపతి, మాజీ ఎంపీపీ బందెల నరేష్, ఎంపీటీసీ ఆది రఘు, పింగిలి వెంకటేశ్వర్ల రెడ్డి, మమ్మద్ అఫ్జల్, గువ్వాడి లక్ష్మణ్, మేకల రాజు, దేవేందర్ పటేల్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## పూల రవీందర్‌కే సంపూర్ణ మద్దతు : పీఆర్‌టీయూ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో ఎస్సీ ఎస్టీ బీసీలు బలపరిచిన జాక్టో ఉమ్మడి అభ్యర్థి పూల రవీందర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పీఆర్టీయూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచర్ల శ్రీనివాస్, పసుల శంకర్ తెలిపారు. సోమవారం భూపాలపల్లిలో సంఘ నాయకులతో కలసి వారు మాటాడారు. రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేయడంలో అనుభ వమున్న బహుజన బిడ్డ, మలిదశ తెలంగాణ పోరాటంలో ఉపాధ్యాయ సం ఘాల జేఏసీ నాయకుడిగా పోరాటం చేసిన పూల రవీందర్‌కు మద్దతు ప్రకటించామన్నారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు బండారి కుమార్ స్వామి,ఎల్కటి శరత్,రాజ్ కుమార్,సునీత,విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీను బాబు పుట్టినరోజు వేడుకలు





నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్‌రెడ్డి, తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితల రాజయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహార్‌రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రకాష్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షుదు దండు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ ఎస్టీసెల్ జిల్లా కార్యదర్శి సవేందర్, కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్రయ్య, బండి రాజయ్య, చెంద్రయ్య, రాజుగాడ్, తదితరులు పాల్గొన్నారు.

### యూత్ కాంగ్రెస్ రక్తదానం

**మల్హర్‌రావు** : ఉమ్మడి రాష్ట్ర మాజీ శాసనసబాధిపతి దుద్దిల్ల శ్రీపాద రావు చిన్న కుమారుడు, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు పుట్టినరోజు సందర్భంగా సోమవారం యూత్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకుడు మండల రాహుల్ ఆధ్వర్యంలో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. కాంగ్రెస్ పార్టీ మంథని నియోజకవర్గ యువజన నాయకు డుగా ఈ ప్రాంత ప్రజలందరికీ అండదండగా ఉంటున్నారని అన్నారు. శ్రీనుబాబు పుట్టిన రోజు సందర్భంగా 50మంది యువకులు రక్తదానం చేసినట్లు పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు సందీప్, కిరణ్, మహేష్, శ్రీకాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

### నగేష్ యాదవ్ ఆధ్వర్యంలో

**మహదేవపూర్** : మండలంలో సోమవారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదినం సందర్భంగా మహదేవపూర్ మండలం కేంద్రంలోని ప్రధాన కూడలిలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మహదేవపూర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేశారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, సహకార బ్యాంకు చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మాజీ చైర్మన్ వామన్‌రావు, మాజీ ఎంపీపీ రాణిబాయ్ మండల అధ్యక్షులు ఎండీ అక్బర్ ఖాన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విలాస్‌రావు, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, యూత్ మాజీ అధ్యక్షులు కటకం అశోక్, మహిళా నాయకురాలు ఓటేటి పద్మ, మండల ప్రధాన కార్యదర్శి కోటా సమ్మయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

### పలిమెల మండల కేంద్రంలో

**మహదేవపూర్** : పలిమెల మండలం లో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దందేర రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దందర రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించరు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, మైనారిటీ సెల్, ఎస్సి సెల్, ఎస్టీ సెల్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీపీ ఆధ్వర్యంలో

**మహదేవపూర్** : పలిమెల మండలం లోని బుర్గుగూడెం అంగన్‌వాడీ సెంటర్ లో, ప్రాథమిక పాఠశాలలో సోమవారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శీను బాబు జన్మదిన వేడుకలు మాజీ ఎంపీపీ కురుసం బుచ్చక్క, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్మోహన్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# యువత అన్ని రంగాల్లో ముందుండాలి

### యువతకు అన్ని వేళలో సహకారం అందిస్తా

### జంపన్న చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భూక్య జంపన్న

నవతెలంగాణ- ములుగు



యువత అన్ని రంగాల్లో ముందుండాలని, యువతకు అన్ని వేళలో సహకారం అందిస్తానని జంపన్న చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భూక్య జంపన్న తెలిపారు. ఈ నెల 27 నుండి మార్చి 2 వరకు మెదక్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి బేస్బాల్ పోటీలకు జిల్లానుంచి అండర్ 14 లో ఎంపికయిన విద్యార్థులు సోమవారం జిల్లాకేంద్రంలో జంపన్న వారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లానాయకుడు భూక్య జంపన్నను సంప్రదించారు. క్రీడాకారులకు ధైర్యం చెప్పి, క్రీడా దుస్తులను అందించారు. ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ యవత అన్ని రంగాల్లో ముందుండాలని, భవిష్యత్తులో వారికి కావాలసిన సహకారం తప్పకుండా అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రమేష్, జాయింట్ సెక్రటరీ నూనావత్ రాజశేఖర్, బిఆర్ఎస్ నాయకులు రాజేందర్. ఎండి యూనిష్, నేరేళ్లశ్రీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 48 గంటల సైలెన్స్ పీరియడ్ అమలు : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈ నెల 27న జరిగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 48 గంటల సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... పోలింగ్ సందర్భంగా 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27వ తేది సాయంత్రం 4 గంటల వరకు 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని గుంపులుగా ఉండటం, ప్రచారం చేయడం నిషిద్ధమని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారం, బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపడం కూడా నిషేధమని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించడం ప్రచారం చేయడం, అభ్యంతరకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై నిషేధం అమలు చేయనున్నట్లు తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ లో ప్రచార కార్యక్రమాలు నిర్వహణకు వచ్చిన ఇతర జిల్లాల వ్యక్తులు జిల్లాలో ఉండొద్దని స్పష్టం చేశారు. కళ్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జి లలో తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ కూడా నిషేధమని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.

## వలస ఆదివాసీ గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న వలస ఆదివాసీ గ్రామాల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా జిల్లాలోని వివిధ మండలాల్లో 68 వలస ఆదివాసీ గ్రామాలు నివాసం ఏర్పరుచుకుని ఉంటున్నాయని అన్నారు. కానీ ఇప్పటికీ ఆ గ్రామాలకు శాశ్వత కరెంట్ లేకపోవడం బాధాకరం అన్నారు. అన్ని గ్రామాలలో చేతిపంపులు ఉన్నా ఆ నీరు ఏమాత్రం తాగటానికి అనుకూలం కావని కారణం ఫ్లోరైడ్ అన్నారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం అనేక చర్యలు చేపడుతున్న ప్రభుత్వాలు సాటి మనుషులుగా వలస ఆదివాసులని గుర్తించకపోవడం, వారు నివసిస్తున్న గ్రామాలకు తాగునీరు, కరెంట్ సౌకర్యాలు లేకపోవడం శోచనీయమని అన్నారు. అటవీ సంరక్షణ పేరుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా వేలాది ఎకరాల అడవిని కార్పొరేట్ లకు అప్పనంగా అప్పాజెప్పే ప్రభుత్వ చట్టాలు ఆదివాసీలు బతకటం కోసం వారు దున్నుకుంటున్న భూములకు పట్టాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను ప్రజావానిలో అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి, శోభన్, చంటి, దేవయ్య, సోమేశ్, పాండు, దేవేందర్, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బోర్ మోటార్‌కు మ్మరమ్మతులు

### నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి 'అన్నారం గ్రామంలో బోర్ మోటారుకు మరమ్మతులు చేయాలి' అనే శీర్షిక నవతెలంగాణ దినపత్రిక ఈనెల 23న ప్రచురించింది. సంబంధిత పంచాయతీ కార్యదర్శి ఈసం శారద, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవీన్ స్పందించారు. ఒక్క రోజుల్లోనే బోర్ మోటార్‌కు మరమ్మతులు చేశారు. విద్యుత్ వైర్ కూడా కాలిపోవడంతో కొత్త విద్యుత్ సర్వీస్ వైర్ కొనుగోలు చేసి మరమ్మతులు చేసి బోర్ బిగించారు. సోమవారం తాగు నీరు పుష్కలంగా లభించింది.

నవతెలంగాణ ఎఫెక్ట్

గ్రామస్తులు అధికారులకు, పంచాయతీ కార్యదర్శి ఈసం శారద, ఆర్డబ్ల్యుస్ నవీన్‌కు, నవతెలంగాణకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా ప్రజలు విచ్చలవిడిగా ఇష్టం వచ్చినట్లు మోటారు వేయొద్దని, వేసవిలో నీటిని వృథా చేయకుండా చూసుకోవాలని సూచించారు.



## పోలీసుల ఎదుట లొంగిపోయిన పుల్సం పద్మ

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

నవతెలంగాణ- ములుగు

ప్రభుత్వ నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ డివిజనల్ కమిటీ సభ్యురాలు పుల్సం పద్మ అలియాస్ ఊరే బలియాస్ గంగక్క పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తెలిపారు. సోమవారం జిల్లాపోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వివరాలు వెల్లడించారు. పుల్సం పద్మ ఇలియాస్ ఊరే సెంట్రల్ కమిటీ సభ్యుడు దివంగత కటకం సుదర్శన్ బలియాస్ ఆనంద్ భార్య అన్నారు. కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం గ్రామానికి చెందిన పద్మ సిబల్టి ప్రెస్టీమ్, డికెఎస్జడిసి లో డివిజనల్ కమిటీ సభ్యురాలిగా పనిచేసి మావోయిస్టు సిద్ధాం తాలు వ్యర్థమని గ్రహించి కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితం గడపాలని పోలీసుల ఎదుట తొంగిపోయినట్లు తెలిపారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పనరావాస కార్యక్రమాలవైపు ఆకర్షితురాలై లొంగిపోయినట్లు తెలిపారు. మిగతా పార్టీ నాయకులు, పార్టీ సభ్యులు ములుగు జిల్లా పోలీసుల ఎదుట తొంగి పోలే వారికి రివార్డ్ తో పాటు, ప్రభుత్వ పనరావాసం కల్పించి, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి మహేష్ గీ బాబాసాహెబ్, ములుగు డిఎస్పీ నలువాల రవిందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## జేఏసీ నాయకుల అరెస్టు అన్యాయం

### టీవీఏసీ జేఏసీ చైర్మన్ అల్లం ఓదెలు

నవతెలంగాణ-గణపురం

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంచిర్యాల పర్యటనకు వస్తె టీవీఏసి జెఎసి నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని జేఏసీ చైర్మన్ అల్లం ఓదెలు కన్వీనర్ బీరెల్లి రాజు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జేఏసీ రాష్ట్ర నాయకులు సదానందం, తిరుపతి, వెంకటేష్, దేవేందర్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 20న జరిగిన చలో విద్యుత్ సౌధ కార్యక్రమంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇదే వైఖరి అవలంబించిందని అన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రి ఏ జిల్లాకెళ్తే ఆ జిల్లాలో ఉన్న జేఏసీ నాయకులు అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ఎన్ని అరెస్టులు చేసినా ఆర్టిజన్స్ కన్వర్షన్ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. తక్షణమే టీవీ ఎసి జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు

## ఏప్రిల్ 16న అయ్యప్ప విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్పస్వామి విగ్రహాన్ని ఈ ఏడాది ఏప్రిల్ 16వ తేదీన ప్రతిష్టాపన చేపట్టనున్నట్లు భద్రకాళి ఆలయ అర్చక బృందం రామకృష్ణ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో గ్రామస్తులు, భక్తులు, అయ్యప్పస్వామి మాలధారుల సమక్షంలో ప్రతిషాపన ముహూర్తం ఖరారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొలుసానిగౌరీ శంకర్ , ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బోడ సత్యం, కోశాధికారి పర్వతాల లాలయ్య, అజ్మీర సమ్మయ్య, వంగరి గోపి, గద్దె జయకష్ణ, చింత సాంబయ్య పిన్నింటి యాదిరెడ్డి, పెండ్యాల ప్రభాకర్, తాడూరి రఘు, నూక ప్రభాకర్, బచ్చుసత్యనారాయణ పాలకుర్తి పాపన్న, మోడెం రమేష్, ఎగ్గడి వెంకటేశ్వర్లు, బచ్చు సతీష్, నారాయణ పాల్గొన్నారు.

## 'బడె నాగజ్యోతి' ఆశీర్వచనాలు

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని కాటాపూర్ గ్రామంలో నెలటూరి అనిల్-నర్మదల కుమారుడు "వివన్" పుట్టినరోజు వేడుకలకు సోమవారం బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జెడ్పి చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి- జగదీష్ హాజరై ఆశీర్వదించారు. కష్టపడి అన్ని రంగాల్లో విజయం సాధించి ఉన్నత శిఖరాలు అధి రోహించాలని అన్నారు. మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, జాగ తి మహిళా అధ్యక్షురాలు స్వరూప, సీనియర్ నాయకులు సాయి లక్ష్మీ నరసయ్య, యూత్ అధ్యక్షులు దిడ్డి రంజిత్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ గౌసొద్దిన్ (వహీద్) గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దిలీప్ చంద్ర గోపాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ- ములుగు



ములుగు సబ్ రిజిస్టర్ దిలీప్ చంద్ర గోపాల్ 47వ జన్మదినం సందర్భంగా సోమవారం డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు ముంజల బిక్షపతిగౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ దిలీప్ చంద్ర గోపాల్ సబ్ రిజిస్ట్రార్ అధికారి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్నారని అన్నారు.

## జర్నలిస్టులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

### జిల్లా కలెక్టర్‌కు టీయుడబ్ల్యూజే(ఐజేయు) వినతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికి ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్యాతం సతీష్, సామంతుల శ్యామ్ మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని అన్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందని, జర్నలిస్టుల కుటుంబాలకు భరోసా కల్పిస్తూ జర్నలిస్టులందరికి ప్రమాద భీమా చేయించేందుకు జిల్లా కలెక్టర్ బడ్జెట్ నుండి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, రాష్ట్ర ఈసీ మెంబర్ విజయ్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్, టెంజు జిల్లా అధ్యక్షుడు కొంకుల సాంబయ్య, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సమ్మయ్య గౌడ్, జర్నలిస్టులు సాంబయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి పంటకు మద్దతు ధర ఇప్పించాలి : బీఎస్పీ

నవతెలంగాణ-వెంకటాపురం

మిర్చి పంటకు మద్దతు ధర కల్పించాలని కోరుతూ బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ మహేందర్, వ్యవసాయ శాఖ అధికారులకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి మాట్లాడుతూ.. మండలంలోని మిర్చి రైతుల పంటకు సరైన గిట్టుబాటు ధర లభించక రైతులు అధిక మొత్తంలో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులకు ముందస్తు పెట్టుబడులు పెట్టి ఆంధ్రా వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు అన్నారు. మండలంలో ప్రయివేటు వ్యక్తులు మిర్చి కొనుగోలు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలి ఘన సన్మానం

నవతెలంగాణ-గూడూరు

ఏఐసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలంబా హైదరాబాద్ గాంధీభవన్‌లో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నునవత్ రాధాను సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు ఆధ్వర్యంలో న్యాయ సమ్మేళన్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబా హాజరై మాట్లాడుతూ దేశంలోనే లక్షకుపైగా సభ్యత్వాలు నమోదు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మహిళా కాంగ్రెస్ అని పేర్కొన్నారు.. తదనంతరం మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేసిన సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధాను సన్మానించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి భవిష్యత్తులో చట్టసభలకు అవకాశం కల్పించేలా తన వంతుసహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల అధ్యక్షురాలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్యుమరేటర్లు, ఆపరేటర్లకు పారితోషికం చెల్లించాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

2024 నవంబర్ నెలలో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో విధులు నిర్వహించిన ఎన్యూమరేటర్లకు, డేటా ఎంట్రీ చేసిన ఆపరేటర్లకు ఇవ్వాల్సిన పారితోషికాన్ని వెంటనే ఇవ్వాలని సోమవారం ఎంపీడీవోకు ఉద్యోగులు, ఆపరేటర్లు వినతిపత్రం సమర్పించారు. విధులు నిర్వహించి మూడు నెలలు గడిచినా ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని, సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకుని వెంటనే పారితోషికం ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్‌ఖాదర్, వెన్ను బిక్షపతి, పత్తిపాక ఉపేందర్, వి వెంకటరమణ, చీర మురళి, బండారు స్వాతి, నేలకొండ నాగవాణి, బానోత్ దేవుసింగ్, ఏ ప్రణీత, ఎస్ అనిత, నేరెళ్ల పద్మ, జి రేవంత్, జి రాజు, జి జస్వంత్, షేక్ అజిత్ తదితరులు పాల్గొన్నారు

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ తొర్రూరు (దంతాలపల్లి)

అవసరాలకు చేసిన అప్పులను తీర్చలేక అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దంతాలపల్లి మండలం వేములపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.దంతాలపల్లి ఎస్సై పి. రాజు తెలిపిన వివరాల ప్రకారం.. వేములపల్లికి గ్రామానికి చెందిన మట్టపల్లి వెంకన్న (55) గత రెండు సంవత్సరాల కిందట తన గ్రామంలో ఇల్లు నిర్మించుకున్నాడు.ఆ సమయంలో తనకు తెలిసిన వాళ్ల దగ్గర సుమారు రూ.8లక్షలు అప్పు తీసుకున్నాడు. తన కొడుకు చదువుల విషయంలో కూడా కొంత అప్పు చేశాడు. ఆ అప్పు ఎలా తీర్చాలి అనే బాధతో, ఆర్థిక ఇబ్బందులతో సోమవారం ఉదయం 10 గంటల సమయంలో తన ఇంటి వద్ద వ్యవసాయ అవసరాలకు తీసుకొచ్చుకున్న పురుగుల మందు తాగగా, వెంటనే చికిత్స కోసం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఎస్సై రాజు తెలిపారు. మృతుని భార్య మట్టపల్లి ఉప్పలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## బాధిత కుటుంబాలకు ఝాన్సీరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని మాటేడు గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు పరామర్శించిన వారిలో మాటేడు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బాతుక వెంకన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన దూదిమెట్ల ఐలయ్య ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. యువజన నాయకులు లింగాల మురళి రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, మాటేడు మాజీ సర్పంచ్ వల్లపు వెంకన్న శోభ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి

విద్యుత్ ఏఈ రమేష్

నవతెలంగాణ-పెద్దవంగర

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి చేస్తున్నామని ఏఈ రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పరగూడెం, అవుతాపురం, పడమటి తండా, బొమ్మకల్ గ్రామాల్లో అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో వచ్చే విద్యుత్ సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## బిర్యానీ పాయింట్ ఫర్నిచర్ స్వాధీనం

నవతెలంగాణ-వరంగల్

బల్దియా కు రెండు సం.లుగా బకాయి పడి ఉండి ఆస్తి పన్ను చెల్లించని బిర్యానీ పాయింట్ ఫర్నిచర్ ను స్వాధీనం చేసుకున్నట్లు బల్దియా డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్)రాజేశ్వర్ తెలిపారు.ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడుతూ ఖాజీపేట రైల్వే స్టేషన్ సమీపం లో కే ఆర్ రెడ్డి బిర్యాని సెంటర్ పేరు తో వ్యాపారం చేస్తూ సుదీర్ఘ కాలం పన్నులు చెల్లించకుండా (ఆరియర్స్)నిర్వహిస్తున్న సదరు యాజమాన్యం వారికి పన్నులు చెల్లించాలని కోరుతూ పలు మార్లు విజ్ఞప్తి చేయడం జరిగిందని కమిషనర్ ఆదేశం మేరకు పన్నులు చెల్లించాలని నోటీసు లు అందజేయడం జరిగిందని అయిన ప్పటికీ పన్నులు చెల్లించని కారణం గా బిర్యాని పాయింట్ ఫర్నిచర్ ను సోమవారం స్వాధీనం చేసుకోవడం జరిగిందని డీసీ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఓ యూసూఫొద్దీన్ ఆర్ఐ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని పిక్లాతండా శివారు బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవోకాలేరు యాదగిరి హాజరై మాట్లాడుతూ పాఠశాలలో విద్యతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీ యమన్నారు. పాఠశాలలో రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యా యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డివి రమణ, కాంప్లెక్స్ కార్యదర్శి కళ్లెం వీరారెడ్డి, ఉపాధ్యాయులు గనె యాదగిరి, గనే పావని, ఏపీపిసి చైర్మన్ అనిత, అంగన్‌వాడీ టీచర్ గుగులోతు నీలా, బానోతు పద్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# చట్టాల అమలులో న్యాయవాదుల పాత్ర కీలకం

విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ

నవతెలంగాణ-మహబూబాబాద్

చట్టాల అమలులో న్యాయవాదుల పాత్ర కీలకమని ప్రముఖ న్యాయవాది విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో పాత, కొత్త క్రిమినల్ మేజర్ చట్టాల టేబుల్స్‌తో ఉన్న ఏఎల్టి పబ్లికేషన్ పుస్తకాలను న్యాయవాదులకు, న్యాయశాఖ ఉద్యోగులకు విశ్వ బహూకరించారు. అనంతరం విశ్వ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో, చట్టాల అమలులో గణనీయమైన పాత్ర పోషిస్తున్నది న్యాయవాదులేనని అయన అన్నారు. ప్రజా ఆమోదం లేని చట్టాలు ఆచరణలో అమలుకు నోచుకోవని ఆయన అభిప్రాయపడ్డారు. చట్టసభలకు ఎన్నికవుతున్న ప్రజాప్రతినిధులు అశేష ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకొని చట్టాలను రూపొందించాలన్నారు. ఇండియన్ పీనల్ కోడ్ 1860 స్థానంలో భారతీయ న్యాయ సంహిత 2023, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 స్థానంలో భారతీయ సాక్ష్య అధినయం 2023 చట్టాలను ఈ పుస్తకాలలో సెక్షన్లవారిగా పొందుపరచడం జరిగిందని ఈ సందర్భంగా విశ్వ తెలిపారు.ఈ పుస్తకాలు న్యాయవాదులకు చాలా ఉపయుక్తంగా ఉంటయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మామిడాల సత్యనారాయణ,



మహబూబాబాద్ జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్, న్యాయవాదులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, భూక్య మోహన్ నాయక్, నీరిటి రాజమణి, సూర్ణపాక హరిబాబు, తోనకనూరి సైదులు, విజయ, వి. రామకష్ణ, జె.ఎఫ్‌సి. ఎం. కోర్టు సూపరింటెంట్ పూడుగుల సంతోష్, అదనపు జె.ఎఫ్. సి.ఎం. కోర్ట్ సూపరింటెంట్ డోలి అనిల్ కుమార్ తదితరులకు ఈ పుస్తకాలను విశ్వ బహూకరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కుర్ర మున్నాభాయ్, వై.యాకన్న, జర్పుల సురేష్, భూక్య సురేష్, మణికొండ ప్రవీణ, న్యాయవాద క్లర్కులు సిహెచ్ కృష్ణ, భానోత్ వెంకన్న, సింగం నాగేందర్ పాల్గొన్నారు.

# కేసీఆర్ అభిమానికి ఎమ్మెల్సీ కవిత చేయూత

- ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్ ప్రారంభించిన కవిత

నవతెలంగాణ-తొర్రూరు (దంతాలపల్లి)

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను, పార్టీ అధినేత కేసీఆర్ అభిమానులకు ఎప్పుడూ అండగా ఉంటాడని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఓ కార్యకర్తకు చేయూతను అందించి మరోసారి తన గొప్పమనసు చాటుకున్నారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజాపురం గ్రామానికి చెందిన చిర్రా సతీష్ కుటుంబం 2001లో పార్టీ ఆవిర్భావం నుంచి బీఆర్ఎస్ కార్యకర్త, కెసిఆర్ కు వీరాభిమాని, అయితే చిన్ననాటి నుంచి వినికిడి సమస్య ఉన్న సతీష్ డిగ్రీ పూర్తి చేశారు. స్వయం ఉపాధి కోసం జిరాక్స్ మిషన్, లాప్టాప్ ఇప్పిస్తే స్వయం ఉపాధి పొందుతానని ఇటీవల కెసిఆర్ జన్మదినం రోజున ఎమ్మెల్సీ కవితకు సతీష్ మెసేజ్ చేశారని తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆయన స్వయం ఉపాధి కావాల్సినవి సమకూర్చారు. జిరాక్స్ సెంటర్ ఏర్పాటు చేసుకోవడానికి సహకారం అందించడమే కాకుండా దాన్ని సోమవారం రామానుజపురంకు వెళ్లిస్వయంగా ఎమ్మెల్సీ కవిత ప్రారంభించారు.



రామానుజపురంలో జిరాక్స్ సెంటర్ ప్రారంభించడంత ఆ అభిమాని ఆనందానికి అవధులు లేకుండా పోయింది. స్వయంగా ఎమ్మెల్సీ కవిత వచ్చి తనకు సహకారం అందించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు రెడ్యా నాయక్, సత్యవతి రాథోడ్, డిఎస్ కవిత పాల్గొన్నారు.

# షెడ్యూల్ తెగల్లో రిజర్వేషన్ వర్గీకరణ జరగాలి

తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ లక్ష్మయ్య

నవతెలంగాణ-గూడూరు

షెడ్యూల్ తెగల్లో రిజర్వేషన్ వర్గీకరణ జరగాలని తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య అన్నారు. మండల కేంద్రంలో వాసవి కన్యకాపరమేశ్వరి హాల్‌లో ఆదివాసీ మహిళా సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటి సదస్సుకు రాష్ట్ర అధ్యక్షురాలు మైపతి వీణరాణి అధ్యక్షతన తుడుందెబ్బ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ కన్వీనర్ రమణల లక్ష్మయ్య హాజరై మాట్లాడుతూ షెడ్యూల్ తెగలలో రిజర్వేషన్ వర్గీకరణ జరిగినపుడు మాత్రమే ఆదివాసీలు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో న్యాయం జరుగుతుందన్నారు.సుప్రీం కోర్టు 2024 ఆగస్టు 01న ఎస్సీ, ఎస్టీలతో పాటు ఎస్టి తెగలలో రిజర్వేషన్ వర్గీకరణ చేసుకోవచ్చని ఆయా రాష్ట్రాలకు ఏడుగురు జడ్జీల ధర్మాసనం తీర్పు ఇచ్చిందన్నారు. ఎస్సీలతో పాటు ఎస్టీల్లో కూడా వర్గీకరణ జరగాలంటే ఆదివాసీ మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు, రాష్ట్రవ్యాప్తంగా తుడుందెబ్బ బలమైన ఉద్యమం తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తేనే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ కమిషన్ నియమిస్తుంది. ఆదివాసీలందరు ఎస్టీల్లో వర్గీకరణ కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.తదుపరి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ షెడ్యూల్ తెగలలో వర్గీకరణ జరగాలంటే ముందుగా ఆదివాసీలందరు సాంసతి సాంప్రదాయాలు కాపాడుకోవాలి.1/70 చట్టం , పీసా చట్టం , అటవీ హక్కుల గుర్తిపు చట్టం ఆర్వో ఎఫ్ఆర్ అమలు కావాలంటే ఆదివాసీ లందరు చైతన్యం మై పోరాడాలని ఆదివాసి హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు గూడూరు మండల కేంద్రాన్ని రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతనికి బ్రతకడం కోసం వలస వచ్చిన గిరిజనేతరులు గూడూరు మండల కేంద్రని ఏజెన్సీ నుండి షెడ్యుల్ ప్రాంతం నుండి తొలగించాలని. భారత రాజ్యాంగ నికి వ్యతిరేకంగా హై కోర్టుకు వెళ్లడం వంటి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. అక్రమ వ్యాపారులకు ,అక్రమ భూ కబ్జాదారులకు-దోపిడీ దారులకు భారత రాజ్యాంగం లో ఉన్న ఆదివాసీ చట్టాలు, దోపిడీ దారులకు మింగుడు పడడం లేదని, అలాంటి గిరిజనేతరులు ఏజెన్సీ




ప్రాంతాన్ని వదిలి వెళ్లాలని ఉంటుందని తుడుందెబ్బ నుండి హెచ్చరిస్తున్నామన్నారు. ఆదివాసీ హక్కులు, చట్టాలు కాపాడుకొనుటకు ఉద్యమానికి సిద్ధం కావాలని తుడుం దెబ్బ పిలుపునిచ్చింది

**ఆదివాసీ మహిళా సంఘం జిల్లా కమిటీ ఎన్నిక**

ఆదివాసి మహిళ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఎన్నునుకున్నారు. అధ్యక్షురాలుగా అధ్యక్షులు కోటేం ప్రమీల, ప్రధాన కార్యదర్శి తుర్స లలిత, ఉపాధ్యక్షురాలు వెనక గౌతమి,చట్ల కుమారి కార్యదర్శులు కల్తీ కొమ్మక్క, పూనేం సుగుణ,కల్తీ కష్ణ వేణి, కొట్టెం పద్మ ప్రచార కార్యదర్శ కోటెం సులోచన, వెనంబ సాంబ లక్ష్మి , కోశాధికారి మోకాల సులోచనలు ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కమిటి ఉపాధ్యక్షుడు వట్టం కన్నయ్య, ధనసరి రాంమూర్తి, ఆదివాసీ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇరుప మీన ,మహు బాద్ జిల్లా అధ్యక్షుడు సువర్ణ పాక వెంకట రత్నం, ప్రధాన కార్యదర్శి చీమల శివ కుమార్, తుడుందెబ్బ భద్రది జిల్లా అధ్యక్షుడు దుర్గరపు వీరభద్రు, భూ పోరాట కమిటీ అధ్యక్షుడు పొడుగు రామారావు, తుడుందెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షుడు పూనేం సందీప్, బయ్యారం మండల అధ్యక్షుడు ఆలెం కృష్ణ, గూడూరు మండల కో కన్వీనర్ తుర్స సుధాకర్, లింగాల కిరణ్ గంగారం మండల అధ్యక్షుడు వెనక వెంకన్న, ప్రధాన కార్యదర్శి కల్తీ రమేష్, ఈక నరేష్ కొటెం సాంబయ్య, తుర్స కష్ణ, వట్టం వీరస్వామి, ఆదివాసీ ఉద్యోగుల సంఘ నాయకులు కల్తీ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్ధ శతాబ్దం దాటినా.. చెదరని స్నేహబంధం

- 51ఏండ్లకు కలిసిన బాల్య స్నేహితులు
- రాయపర్తి పాఠశాలలో అ'పూర్వ' సమ్మేళనం

నవతెలంగాణ-రాయపర్తి

ఈ మధ్యకాలంలో పాఠశాలల్లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసుకొని నాటి మధుర స్మృతులను నెమరేసుకుంటూ కొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు. ఈ తంతు ప్రతి పాఠశాలలో ఆనవాయితీగా కొనసాగుతుంది. కానీ గత ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం నభూతో.. నభవిష్యతి అన్నట్లుగా 1974-75 సంవత్సరంలో రాయపర్తి ఉన్నత పాఠశాలలో చదివిన 10వ తరగతి విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అర్ధ శతాబ్దం దాటిన చెదరని స్నేహబంధంతో నాటు విద్యార్థులు.. నేటి వద్దులు వయస్సును మరచి పాత జ్ఞాపకాలను పంచుకుంటూ మైమరచిపోయారు. ప్రతి ఒక్కరు పిల్లలతో, మనుమలు, మనుమరాలతో విచ్చేసి పాఠశాలలో సందడి చేశారు. తోటి స్నేహితులతో, కుటుంబ సభ్యులతో తాము చదివిన తరగతి గదులను, బ్లాక్ బోర్డును, క్రీడామైదానాన్ని చూసుకుంటూ.. కలియ తిరుగుతూ మురిసిపోయారు. విద్యార్థి దశలో తాము చేసిన కొంటె చేష్టలను చెప్పుకుంటూ సంతోష పడ్డారు. అందరూ కలిసి సహపత్తి భోజనాలు చేశారు. కొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకోవడానికి ఫోటోలు దిగారు. తమ గురువు శ్రీరంగారావుకు ఘనంగా సన్మానం చేశారు. మతిచెందిన గురువులను, తోటి స్నేహితులను గుర్తుకు




చేసుకొని రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఇప్పటి నుండి ప్రతి సంవత్సరం జనవరి ఒకటవ తేదీన కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. పాత జ్ఞాపకాలను పంచుకొని.. కొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకొని.. కళ్లల్లో నుండి ఉబికి వస్తున్న ఆనందభాష్పాలను ఆపుకుంటూ.. మళ్లీ ఇంతమంది స్నేహితులం మళ్లీమళ్లీ కలవాలి అనే ఆశతో బైబై చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థులు విజయ, ఆకుల నరేందర్ రావు, సరోత్తం రావు, సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్ రావు, సుధాకర్, ఉస్మాన్, గుంశవళి, లక్ష్మీ నారాయణ, కష్ణమూర్తి, యాదవ రెడ్డి, రామచంద్రారెడ్డి, నర్సింహారెడ్డి, ఎల్లారెడ్డి, భిక్షపతి, అపయ్య, సత్తయ్య, సోమయ్య పరిపూర్ణ చారి, నాగభూషణం పాల్గొన్నారు.

## దేవాలయ పునర్నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివధి పునర్నిర్మాణంలో భాగంగా దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి సోమవారం గోపనపల్లికి చెందిన క్రీ. శే. నాంపల్లి మల్లయ్య జ్ఞాపకార్థం వారి భార్య అనసూర్య కొడుకు, కోడలు శ్రీను-ఉమా ఆలయ పునర్నిర్మాణానికి 10,116 విరాళంగా అందజేశారు. నర్సంపేట మండలం ద్వారకపేట గ్రామానికి చెందిన కీ. శే.దొంగల మల్లయ్య జ్ఞాపకార్థం కొడుకు



కోడలు సురేష్-రజిత దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి రూ.5,116 విరాళంగా అందజేశారు. అదే గ్రామానికి చెందిన కీ.శే పొర్రా ఐలయ్య జ్ఞాపకార్థం కొడుకు కోడలు చిన్న ఎల్లయ్య-అరుణ దంపతులు రూ. 10,116 విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.




## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరంలో మే 26, 27, 28 తేదీల్లో జరుగుతున్న ఎంసిపిఐ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం అబ్బనికుంటలోని తెలంగాణ రైతు భవన్ లో సింగతి సాంబయ్య అధ్యక్షతన జరిగిన ఎంసిపిఐ రాష్ట్ర కమిటీ సమావేశానికి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవ సాధన కమ్యూనిస్టుల ఐక్యత లక్ష్యంగా దివంగత మద్దికాయల ఓంకార్, బి.ఎస్.రెడ్డి లాంటి సాయుధ పోరాట యోధుల త్యాగాలతో ఏర్పాటు చేసిన ఎంసిపిఐ పార్టీని కొంతమంది స్వార్ధపరులు ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. ఓంకార్, బి.ఎస్.రెడ్డిల లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయకుండా వారి సిద్ధాంతాలకు తూట్లు పొడుస్తూ కమ్యూనిస్టుల ఐక్యతకు విగాథం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఓంకార్ బి.ఎస్.రెడ్డి ఆశయాల సాధనకు ఎంసిపిఐ పార్టీని బలోపేతం చేస్తూ వరంగల్ లో నిర్వహిస్తున్న ప్రథమ మహాసభలకు అన్ని వర్గాలపై హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు మోర్తాల చంద్రావు మాడిశెట్టి అరుణ్ కుమార్, పానుగంటి నర్సయ్య, చంద్రశేఖర్, ఊరి వీరన్న, బాబు యాదవ్, తాటికొండ రవి, బాబు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేందుకు ప్రజా ప్రభుత్వం కషి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేందుకు ప్రజా ప్రభుత్వం కషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండలంలోని కొంకపాక గ్రామంలో సోమవారం రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చెరువులోకి వచ్చే ఎస్సారెస్పీ కెనాల్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆనందంతో ఉండాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం రైతులకు ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా చెరువులు నింపడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంత రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, రైతులకు అండగా నిలబడతామని తెలిపారు. ప్రతి చెరువులో ఎస్సారెస్పీ ద్వారా నీళ్ల వచ్చేలా పని చేస్తామని, ప్రతి ఎకరానికి నీరు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కొంకపాక గ్రామ పార్టీ అధ్యక్షుడు పాషా, సీనియర్ నాయకులు చందర్ రావు,నాయకులు సంపత్ గౌడ్, గ్రామ రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గమ్మ గుడికి మరమ్మతులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏబీ తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బోటికాడితండా, ఉట్టి తండా, ఆక్యా తండాలకు చెందిన దుర్గమ్మ ఆలయ అభివీద్ధికి సోమవారం స్థానిక నాయకులు మరమ్మతులు చేపట్టారు. ఈ పనులకు గ్రానైట్ బండలు అందిస్తున్న దాత వేంకటేశ్వర రావు మూడు తండాల తరుపున స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోతు కిషన్ నాయక్,బీ ఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య వీరన్ననాయక్ అభివీద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భూక్య ధర్మ,రమేష్, చిన్నా,శ్రీను, ఈరు, చింటు, వినోద్,వినోద్ తండా వాసులు పాల్గొన్నారు.

## డంప్ యార్డు నుండి వచ్చే పొగ నియంత్రణకు చర్యలు

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

డంప్ యార్డు నుండి వచ్చే పొగ నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి అన్నారు. రాంపూర్ లో గల డంప్ యార్డును సోమవారం మేయర్ గుండు సుధా రాణి క్షేత్రస్థాయిలో సందర్శించి కొనసాగుతున్న బయో మైనింగ్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ డంప్ యార్డు వల్ల స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఇందుకోసం డంప్ యార్డు చుట్టూ ఎత్తుగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడంతో పాటు 10ఫీట్ల మేరకు ప్లాంటేషన్ చేపట్టడం డంప్ యార్డు మధ్యలో రోడ్డు ఏర్పాటు చేస్తామని బయో మిథనైజేషన్ ప్రక్రియ ద్వారా వచ్చే ఎండ్ ప్రొడక్ట్ (అంత్య ఉత్పన్నాలు) ను వెంటనే అక్కడ నుంచి తరలించడం, ఇప్పటికే అక్కడ పేరుకు పోయి ఉన్న గార్బేజ్‌ను కొత్తగా రెండు బయో మిథనై జేషన్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. నగర వ్యాప్తంగా 5-10 టన్నుల సామర్థ్యం గల 6 బయో కంపోస్టు యూనిట్ లతో పాటు, పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్, బాలసముద్రం ప్రాంతాల్లో ఏర్పాటు చేసి డిసెంట్రలైజ్‌గా ఎరువును తయారు చేస్తున్నామని మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బల్దియా వ్యాప్తంగా లక్ష్మీపురం మార్కెట్, బాల సముద్రం (ఎల్ఐసీ) మార్కెట్, కాజీపేట మార్కెట్ ప్రాంతాలలో బయో మిథనైజేషన్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి మార్కెట్ వ్యర్థాలు ఆహార వ్యర్థాలు బయటకు వెళ్లకుండా అక్కడే గ్యాస్‌ను ఉత్పత్తి చేస్తున్నామని అన్నారు. ప్రతి వార్డుకు ఒక డిసెం ట్రల్ విండ్రో కంపోస్టు యూనిట్ ను ఏర్పాటు చేసి అక్కడే చెత్తను వేరు చేసి తడి చెత్తను ఎరువుగా మార్చడం, పొడి చెత్తను డీఆర్ సీసీ కేంద్రాలకు తరలించి చెత్త డంప్ యార్డుకు చేరకుండా చర్యలు చేపట్టనున్నట్లు మేయర్ తెలిపారు.

## వేసవిలో విద్యుత్ సరఫరాపై సీఎండీ సమీక్ష



**నవతెలంగాణ-నక్కలగుట్ట**

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ , విద్యుత్ భవన్ , కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, డైరెక్టర్లు , నోడల్ ఆఫీసర్లు , 16 జిల్లాలకు సంబంధించిన డి ఈ , ఏ డి ఈ , ఏఈలు ఎంఆర్‌టి విభాగానికి చెందిన అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ సబ్ స్టేషన్ నుండి రియల్ టైం డేటా ఎప్పటికప్పుడు పొందడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని ఇందులో భాగంగా మొదట ఎన్పీడీసీఎల్ పరిధిలో 100సబ్‌స్టేషన్లు గుర్తించామని , మిగతావి దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ 100 సబ్‌స్టేషన్‌ల రియల్ టైం డేటా పనులు మార్చి 1 నుండి ప్రారంభం అవుతాయని, వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి డేటా కీలకమని ఆ డేటా ఎప్పటికప్పుడు రియల్ టైంలో కచ్చితమైన సమాచారం పొందగలుతామని, తద్వారా వేగవంతంగా చర్యలు చేపట్టవచ్చన్నారు. దీని ద్వారా అంతరాయాలు గణనీయంగా తగ్గించవచ్చని , సమస్య ఎక్కడ ఉన్న వేగంగా తెలుసుకోవచ్చని తెలిపారు. బంచ్ ఫీడర్లులు ఉన్న చోట వీసీబీ లు పెట్టడం వలన ఫీడర్ లు వేరు కావడం వలన అంతరాయాలు తగ్గుతాయని వివరించారు. విధిగా ట్రాన్స్ఫార్మర్ల లోడ్ తెలుసుకోవడానికి టాంగ్ టెస్టర్ రీడింగ్ తీసుకోవాలని, సబ్‌స్టేషన్ లో సూక్ష్మ లోపాలను గుర్తించడానికి థర్మల్ ఇమేజింగ్ కెమెరాలను వాడి వాటిని అరికట్టాలన్నారు. సూక్ష్మ లోపాలను వెంటనే కనుగొని సరిచేస్తే అంతరాయాలు లేకుండా చేయవచ్చని, వోల్టేజ్ లో హెచ్చు తగ్గులు లేకుండా కెపాసిటర్ బ్యాంకులు ఎంతగానో ఉపయోగపడుతాయని పవర్ ఫాక్టర్ 95 నుండి 1ఉండాలన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫాక్టర్ ఘననీయంగా మెరుగు పరచడానికి కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతున్నాయని అన్నారు. కెపాసిటర్ బ్యాంకులు పెట్టడం వలన సబ్‌స్టేషన్, లైన్లలో విద్యుత్ సరఫరా ఓవర్ లోడ్ కాకుండా నియంత్రిస్తున్నదన్నారు.నష్టాలు కూడా చాల వరకు తగ్గుతాయని, టెక్నికల్ నష్టాలు ఘననీయంగా తగ్గుతాయని , పరికరాల మన్నిక కూడా చాల కాలం పెరుగుతుందన్నారు. అవసరమున్న చోట కొత్తగా పవర్ ట్రాన్స్ఫార్మర్లను పెడుతున్నామని, అలాగే పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డైరెక్టర్లు డైరెక్టర్(హెచ్ఆర్‌డీ బి.అశోక్ కుమార్, సిజియంలు కె.కిషన్, అశోక్ , జీఎం అన్నపూర్ణ, డిఈలు సదానందం , దర్శన్ కుమార్, హర్జిజాటోత్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జేఏసీ రాష్ట్ర వైస్‌చైర్మన్‌గా కొర్నేల్

**నవతెలంగాణ-ఆత్మకూరు**



ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ గా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నత్తి కొర్నెల్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయన నియామక పత్రాన్ని ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ చైర్మన్ మామిడి సుదర్శన్ హైదరాబాద్‌లో సోమవారం కోర్నెల్ కు అందజేశారు. ఈ సందర్భంగా కోర్నెల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎస్సీ వర్గీకరణ జెఏసి రాష్ట్ర వైస్‌చైర్మన్‌గా నియమించిన జాతీయ అధ్యక్షులు మామిడి సుదర్శన్, రాష్ట్ర అధ్యక్షులు పులిగిల్ల బాలయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన కాంగ్రెస్, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి లకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మహాశివరాత్రి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

**నవతెలంగాణ-శాయంపేట**



మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాల యంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాల కర పత్రాలను సోమవారం దేవాలయ ఆవరణలో దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ఈ నెల 26న నిర్వహించే శివరాత్రి ఉత్సవాలలో భాగంగ ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ ప్రథమ రుద్రాభిషేకం. 6గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అర్చనలు అబిషేకాలు రాత్రి 9.50గంటలకు శివ పార్వతుల కళ్యాణం నిర్వహిస్తామని తెలిపారు రాత్రి 12గంటలకు లింగోద్భావ పూజ అష్టోత్తర శత బిల్వార్చన నీరాజనం. మంత్ర పుష్పం పూజలు జరుగుతాయని తెలిపారు. మహా శివరాత్ర ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన ఆర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు మార్త సుమన్, కొలగాని శ్రీనివాస్, కోమటి గణేష్, నీల కోమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభా పాఠవ పోటీలు

**నవతెలంగాణ-శాయంపేట**

మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పఠన లిఖిత, గణిత ప్రతిభా పాఠవ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన 100 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం పెద్దకోడెపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మాలోతు సారయ్యనాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ గడ్డం భిక్షపతి పాల్గొని మాట్లాడారు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తెలగు ఆంగ్లం, గణిత విషయాలలో పఠనలిఖిత చతుర్విధ పక్రియలపై పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులకు పఠన లిఖిత గణిత భావనలు పెంపొందించేందుకు ప్రతిభ పాఠవ పోటీలలు ఉపయోగపడుతాయని తెలిపారు. అనంతరం ఈ ప్రతిభా పాఠవ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

### రూ.30.94 లక్షల విలువైన 60 కిలోల గంజాయి స్వాధీనం

**నవతెలంగాణ-ఆత్మకూరు**

అక్రమంగా ఎండు గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఆత్మకూరు పోలీసు సోమవారం అరెస్టు చేశారు. సీఐ ఆర్.సంతోష్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. స్థానిక ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో మండలంలోని గూడెప్పహడ్ జంక్షన్ వద్ద సోమవారం వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు లగేజీతో అనుమానంగా సంచరిస్తుండగా వారిని పట్టుకుని తనిఖీ చేయగా ఎండు గంజాయి ప్యాకెట్లు లభించడంతో వెంటనే వారిని అదుపులో తీసుకొని విచారించారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన కన్హు జెన, అలోక్ ప్రధాన్, మంగు ప్రదాన్ అనే యువకులు కూలీ పనులు చేస్తూ కుటుంబాలను పోషించుకునేవారు. ఈ క్రమంలో వారికి తక్కువ సమయంలోనే ఎక్కువ సంపాదించాలనే దురాలోచనతో గంజాయి తరలించేందుకు సిద్ధం అయ్యారు. బారాం పూర్ రైల్వే స్టేషన్లో సమీర్ అనే వ్యక్తి వీరిని కలిసి సూరత్‌కి గంజాయిని తీసుకువెళ్లి తాను సూచించిన వ్యక్తికి ఇవ్వాలని చెప్పి 28 ప్యాకెట్లుగా ఉన్న మూడు బ్యాగుల్లో 60 కిలోల గంజాయిని అందించి వెళ్లిపోయాడు. అనంతరం ముగ్గురు మూడు బ్యాగులను తీసుకొని బారాంపూర్ రైల్వే స్టేషన్‌లో రైలుఎక్కి సూరత్‌లో అమ్మడానికి బయలుదేరగా తెలంగాణ రాష్ట్రంలో రైలు ప్రవేశించాక పోలీసులు తరచుగా తనిఖీలు చేయడంతో భయాందోళనలకు గురై మార్గమధ్యలో వరంగల్ రైల్వేస్టేషన్ వద్ద దిగినట్లు చెప్పారు. అక్కడ నుండి ఎవరికి అనుమానం రాకుండా బస్సులో కొంతదూరం ప్రయాణం చేద్దామని ప్రక్కనే ఉన్న వరంగల్ బస్టాండ్ కి వెళ్ళి అక్కడ నుండి బస్సులో మంచిర్యాల వెళ్లి రైలుఎక్కుదామని, బస్సు ఎక్కి భూపాలపల్లి మీదుగా వెళుతుండగా ముందు పోలీసులువాహనాలు తనిఖీ చేస్తునారని తెలియడంతో, గూడెప్పాడ్ వద్ద బస్సు దిగినట్లు వారు తెలిపారు.

దీంతో పోలీసులు ఆ ముగ్గురిని అరెస్ట్ చేసి రూ.30,94,700లు విలువ చేసే 61.894 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.



## పరకాలలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**నవతెలంగాణ-పరకాల**



పరకాలలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన జాగృతి యువత రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్ ఇంట్లో జరిగిన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా అశోక్ కుటుంబ సభ్యులు కవితలను శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం అశోక్ దంపతుల్ని కవిత ఆశిర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జేపాల్ రెడ్డి,కౌన్సిలర్లు దామెర మొగిలి,అడప రాము,బిఆర్ఎస్ నాయకులు గంట కళావతి తదితరులు పాల్గొన్నారు.

# పంటపొలాలకు సాగునీరందించడమే ఏకైక లక్ష్యం



**రైతుల కళ్ళల్లో ఆనందం నింపడానికి అహర్నిశలు కృషి**
**క్షేత్రస్థాయిలో కాలువల పరిశీలన**
**కాలువల నిర్మాణ పనుల్లో జాప్యం పట్ల అసహనం**
**అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం**
**వర్షాకాలంలోపు జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకువస్తా**
**ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటా**
**స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**నవతెలంగాణ-లింగాలఘణపురం**

వచ్చే వర్షాకాలం లోపు జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకువచ్చి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. సోమవారం మండలం నెల్లుట్ల జాతీయ రహదారి నుండి (15%ూ% నుండి 20%ూ%) జీడికల్ వరకు గల అశ్వరావుపల్లి కుడి ప్రధాన కాలువ మరియు ఉప కాలువల నిర్మాణ పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 15%ూ, 16ూ, 17ూ, 18ూ, 19ూ, 20ూ% ఉప కాలువల వెంట తిరిగి స్వయంగా పరిశీలించారు.

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాల రైతులకు సాగునీరు అందించడమే ఏకైక లక్ష్యంగా ఎండను సైతం లెక్కచెయకుండా సుమారు 3గంటలు కాలువల వెంట తిరిగి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. నత్తనడకన నడుస్తున్న కాలువల పనుల పట్ల అసహనం తెలిపారు . నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు ఎన్ని రోజులలో పూర్తి చేస్తారో సాయంత్రం లోగ రిపోర్ట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఒకపక్క నీళ్ల లేక రైతుల పంటలు ఎండిపోతుంటే పనులు చేయకుండా కుంటి సాకులు చెబుతున్నారని మండిపడ్డారు. చేసే పనులలో సైతం ప్రమాణాలు పాటించడం లేదని ఇలాగైతే అధికారులకు, కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేయిస్తానని ఫైర్ అయ్యారు. గత 18ఏళ్లుగా ఒకే కాంట్రాక్టర్ ఎందుకు కొనసాగిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. డిఈ, ఈఈ స్థాయి అధికారులకు ఒక ప్రధాన కాలువ కింద ఎన్ని ఉప కాలువలు ఉన్నాయి?, ఎన్ని తూములు ఉన్నాయి?, ఆ కాలువ నీటి సామర్థ్యం ఎంత?, ఎంత ఆయకట్టు ఉంది..? అనే కనీస అవగాహన లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. అశ్వరావు పల్లి కుడి ప్రధాన కాలువ ద్వారా 43వేల ఎకరాలకు సాగు నీరు అందించాలని అందులో రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాలలోనే 30వేల ఎకరాలు ఉందని తెలిపారు . ఈ కాలువ నిర్మాణానికి 2007లోనే 320కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు. కానీ గత 18ఏళ్లుగా పాలకుల అలసత్వం, అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ఈ రోజు వరకు కూడా నీరు అందడం లేదని అన్నారు. అశ్వరావుపల్లి కుడి ప్రధాన కాలువలో 24ఉప కాలువలు ఉన్నాయని ఇందులో 20%ూ% ఉప కాలువ పెద్దదని ఈ 20%ూ% కాలువ ద్వారానే జీడికల్, గుమ్మడవల్లి, సిరిపురం, రామచంద్రగూడెం వరకు నీరు చేరాల్సి ఉందని వివరించారు. కానీ కొన్ని చోట్ల భూసేకరణ పూర్తి చేయకుండా మరియు చిన్న చిన్న అడంకులను సాకుగా చూపుతూ పనులు నిలిపివేశారని తెలిపారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత గత ఏడాది నుండి అనేక సమీక్షలు నిర్వహించి పనులు ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నానని వెల్లడించారు. కాంట్రాక్టర్ కు బిల్లులు సైతం ఇప్పించి పనులు చేయిస్తున్నానని అన్నారు.

15%ూ% నుండి 20%ూ% వరకు కాలువల పరిశీలనలో కాలువలలో పూడిక, చెట్ల తొలగింపు, తూముల ఏర్పాటు, కాలువల ఏర్పాటు పనులను గుర్తించినట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు కాలువల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. భూములు కోల్పోతున్న రైతులు సహకరిస్తే ప్రభుత్వం నుండి రావాల్సిన నష్టపరిహారం ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు, రైతులు సైతం చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకొని పనులు సజావుగా సాగెందుకు సహకరిస్తున్నారని తెలిపారు. ఈ సీజన్ లోనే భూసేకరణ సమస్యలు, అసంపూర్తి పనులను పరిష్కరించి వచ్చే జూన్, జులై నాటికీ జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. 18ఏళ్ళు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు.... ఇప్పటి వరకు కాలువల వెంట ఎవరూ తిరగలేదు.... ఇప్పుడు నేను వెంట పడుతున్న కాబట్టి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఏదీ ఏమైనా వచ్చే వర్షాకాలంలోపు జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకువచ్చి ప్రజలకు ఇచ్చిన హామీ నిలబట్టుకోవడమే కాదు జీడికల్ రామచంద్రస్వామి వారి ఆశీస్సులు తీసుకుంటానని పేర్కొన్నారు. జీడికల్ ఆలయాన్ని మరింత అభివద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జనగామ నుండి జీడికల్ వరకు రోడ్డు మంజూరు అయిందని మే నెల వరకు పనులు ప్రారంభిస్తానని తెలిపారు. ఎస్సీ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే 45లక్షలు మంజూరు చేసానని అన్నారు.

### బీజేపీ,బీఆర్ఎస్‌లు బీసీకులగణనను అంగీకరించడానికి సిద్ధంగా లేవు

తెలంగాణ రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శక్తి వంచన లేకుండా కష్ట చెస్తుంటే ప్రతిపక్షాలు విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు అందించాలని చూస్తుంటే బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు దానిని ఒప్పుకోవడానికి సిద్ధంగా లేవని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కట్టుబడి ఉందని, రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రాన్ని ఒప్పించి బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. వీళ్ళిద్దరికీ తెల్లారి లేస్తే ప్రెస్ మీట్లు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు బీసీ కుల గణనపై మాట్లాడే నైతిక అర్హతలేదని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అదనంగా ఒక్కరూపాయి కేటాయించలేదని, కిషన్ రెడ్డి గారికి నిజంగా తెలంగాణ పై ప్రేమ ఉంటే ఒక 1000కోట్ల ప్రాజెక్టు తీసుకువచ్చి చూపించాలని సవాల్ విసిరారు. దేశంలో సిగ్గుమాలిన మంత్రులు ఎవరైనా ఉన్నారు అంటే అది కిషన్ రెడ్డి, బండి సంజయ్ మాత్రమేనని విమర్శించారు. బీజేపీ తెలంగాణ వ్యతిరేక పార్టీ అని ఆరోపించారు. కిషన్ రెడ్డి పగటి కలలు కంటున్నారని అవి కలలుగానే మిగిలిపోతాయని తెలంగాణ ప్రజలు ఏట్టిపరిస్థితుల్లో బీజేపీకి అవకాశం ఇవ్వరని స్పష్టం చేశారు.

### 4ఏళ్ల వరకు బీఆర్ఎస్ ఉంటుందో... ఉండదో.....

అధికారం కోల్పోయిన ఏడాదికే బిఆర్ఎస్ పార్టీ, నాయకులు ఆగం ఆగం అవుతున్నారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ఇంకా 4ఏళ్ళు ఓపిక పట్టాలని, అప్పటి దాకా బీఆర్ఎస్ ఉంటుందో... ఉండదో అని అన్నారు. కేసీఆర్ పరిమితికి మించి అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారాని ఆరోపించారు. వాళ్ళు చేసిన అప్పులకు మిత్తిలుకడుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా ప్రజలకు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

### దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం....

దేశంలోనే ఎక్కడా లేని విధంగా సుప్రీం కోర్టు తీర్పుకు లోబడి షెడ్యూల్ కులాల వర్గీకరణకు కల్పించే మొట్ట మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలవబోతుందని అలాగే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే మొదటి రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, జిల్లా నాయకులు దీలిప్ రెడ్డి, బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు గణపతి భిక్షపతి, నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన సోమన్న ఆలయం







**నేటి నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం**
**విద్యుద్దీపాలతో అలంకరణ- ఏర్పాట్లు సర్వం సిద్ధం**

**నవతెలంగాణ-పాలకుర్తి**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేటి నుండి మార్చి ఒకటి వరకు జరిగే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ఎనిమిది గంటల నుండి గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యం, అంకురార్పణ, రుత్విక్ వరుణ, ధ్వజారోహణ, వేద స్వస్తి, అభిషేకములు కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో క్షీరగిరి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రం స్వయంభువు ఆలయం. శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దివ్య క్షేత్రంహరిహరుల క్షేత్రంగా విరాజిల్లుతుంది. క్షీరగిరి క్షేత్రంగా జిల్లాలోనే ప్రాముఖ్యతను సంతరించుకుంది. కొండపై శివుడుగా శ్రీ సోమేశ్వర స్వామి, విష్ణువుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వయంభువులుగా రెండు వేరు వేరు పర్వత గుహలయందు వెలసి ఉన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమన్న ఆలయంలో బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సోమన్న ఆలయాన్ని ముస్తాబు చేయడంతో పాటు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశారు. నేటి నుండి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం గణపతి పూజ తో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది.

ఈనెల 26న మహాశివరాత్రి సందర్భంగా స్వామివారాల కళ్యాణంమహోత్సవం, 27న అభిషేకములు, రథోత్సవం, బండ్ల తిరుగుట, 28న డోలారోహణం, వసంతోత్సవం, మార్చి 1న తెల్లవారుజామున అగ్ని గుండాలు, పండిత సన్మానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

### బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం : మోహన్ బాబు, ఈవో



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పాలకుర్తిలో జరిగే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేశామని ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నేటి నుండి మార్చి ఒకటి వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు గణపతి పూజ, నవగ్రహ, రుద్రహవనములు నిర్వహించబడతాయి. ఆసక్తి కల భక్తులు 1516 చెల్లించి ఒకరోజు రుద్రాహవనములో పాల్గొనవచ్చని సూచించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు భక్తులు సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు వరంగల్, హనుమకొండ, జనగామ, సూర్యాపేట, తొర్రూరు ప్రాంతాల నుండి ఆర్టీసీ సేవలు అందుబాటులో ఉంటాయని, 26న 24 గంటలు బస్సు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గత వారం రోజుల నుండి బ్రహ్మోత్సవాల విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేసే విధంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ పర్యవేక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్నలు వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించి, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దృష్టి పెట్టారు.

### బ్రహ్మోత్సవాలకు భారీ పోలీసు బందోబస్తు

నేటి నుండి మార్చి ఒకటి వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ పర్యవేక్షణలో వర్ధన్నపేట ఏసీపి అంబటి నర్సయ్య ఆధ్వర్యంలో ఐదుగురు సిఐలు, 20 మంది ఎస్ఐలతో పాటు 250 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు.

జాతరలో ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేస్తామన్నారు. 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులు పోలీసులకు సహకరించాలన్నారు. భక్తులు తమకు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలను నిలుపుకోవాలని అన్నారు.

## శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**



జిల్లాలోని చిల్పూర్ మండల కేంద్రంలో మార్చ్ 6 నుంచి 14వ తేదీ వరకు చిలుపూర్ గుట్టపై వెలసిన శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి బ్రహ్మో త్సవాలను నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో బ్రహ్మోత్సవాల గోడపత్రి కలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. అంతకుముందు ఆలయ అర్చకుల మంత్రోచ్చరణలతో కలెక్టర్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మీ ప్రసన్న, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డీపీఓ స్వరూప, డీఎస్సీడీఓ విక్రమ్, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, దేవాలయ పూజారులు, కుర్రెముల మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సోషల్ మీడియా అధ్యక్షుడుగా రాజు

**నవతెలంగాణ-లింగాలఘణపురం**



మండలంలోని జీడికల్‌కు చెందిన దేవారయ రాజు ను మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా నియమాక ఉత్తర్వులులను స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సోమవారం అందించారు. లింగాలఘనపురం మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా ఎన్నిక చేసినందుకు, సహకరించిన మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు (శివకుమార్) , మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కీసర దిలీప్ రెడ్డి , జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దాసరిక్రాంతి, జీడికల్ గ్రామఅధ్యక్షులు కొండబోయిన రాజు, మండల నాయకత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అందరి ఆశీస్సులతో పార్టీని మరింత బలోపేతంగా చేయడం కోసం కృషి చేస్తూ సోషల్ మీడియాలో కష్టపడుతూ కాంగ్రెస్‌కోసం పనిచేస్తానని తెలియచేస్తున్నాను.

## మృతుడి కుటుంబానికి చేయూత

**నవతెలంగాణ-పాలకుర్తి**

మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన దండంపల్లి నర్సయ్య కడు పేదరికాన్ని అనుభవిస్తూ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ అండగా నిలిచింది. సోమవారం మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ తోపాటు వల్మిడి గ్రామస్తులు ఆర్థిక చేయూతనందించారు. నర్సయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, గ్రామస్తులు ఆర్థిక సహాయం చేయాలని సామాజిక మాధ్యమాల్లో విజ్ఞప్తి చేయడంతో దాతలు స్పందించారు. మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్‌తో పాటు దాతలు రూ.42500 మతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గంటా రవీందర్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు దాతలు అండగా నిలవడం అభినందనీయమన్నారు. మతుడు నర్సయ్యకు నలుగురు కుమార్తెలు ఉన్నారని, భూమి లేదని, ఇల్లు లేదని తెలిపారు. కుటుంబ పెద్దదిక్కు కుటుంబానికి అండగా లేకపోవడం బాధాకరమన్నారు. నర్సయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని అండగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బలుగుల ఉప్పలయ్య,వీరమల్ల బాబయ్య ,పోతుగంటి నర్సయ్య, తండమల్లయ్య, బీసు యాదగిరి ,జూలూరు రమేష్ ,దోకూరు రాములు, కూటికంటి శ్రీనివాస్, కాసర్లగిరి, రాపర్తి ఆంజనేయులు, దండంపెల్లి రామస్వామి, ముత్తయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో ఆత్మీయతగా ఉండాలి

**నవతెలంగాణ-పాలకుర్తి**



గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ, యువకులు, సామాజిక కార్యకార్తలు విద్యార్థినీ విద్యార్థులకు ఆత్మీయతగా అండగా ఉండాలని తెలంగాణ విద్య కమిషన్ సలహాదారు, మామిడిపూడి వెంకట్ రంగయ్య ఫౌండేషన్ అంతర్జాతీయ కో-ఆర్డినేటర్ రేగంటి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని విసునూరులో బాలల హక్కుల సంరక్షణ సంస్థ వ్యవస్థాపకులు ఎడవెల్లి సోము అధ్యక్షతన నిర్వహించిన బాలల బలగం ఎంవీఫ్ పూర్వ సామాజిక కార్యకర్తల సమావేశానికి ముఖ్య అధితి గా వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ. ఏమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12 సంవత్సరాల కాలంలో బాలల హక్కుల కొరకు మహా ఉద్యమం చేయడం అభినందనీయమన్నారు. వేల మంది బాల కార్మికులకు పనుల నుండి విముక్తి కలిగించి బడిబాట పట్టించి ప్రయోజకుల్ని చేశారని గుర్తు చేశారు. అనంతరం ఎంవి ఫౌండేషన్ లో పనిచేసిన కార్యకర్తలందరికీ వెంకట్ రెడ్డి మెమొంటోలను అందజేసి శాలువాలతో సత్కరించారు. ఎంవిఫౌండేషన్ లో పనిచేసిన గాదరి సోమశేఖర్ మతి చెందడంతో సోమశేఖర్ సతీమణి మంజులకు 10000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గడ్డం యాక సోమయ్య,వికారాబాద్ జిల్లా చైల్డ్ వెల్ఫర్ కమిటీ చైర్మన్ ఈ. వెంకటేష్,పాలకుర్తి క్యాంప్ ఇంచార్జ్ లలిత,బొమ్మర క్యాంప్ వ్యవస్థాపకులు గాదరి యాదగిరి,పూర్య డివిజన్ అకౌంట్ టెంట్ తోడేటి అంజనేయులు, పూర్య మండల ఇంచార్జీలు పి. లక్ష్మి య్య, రణధీర్ రెడ్డి, ఎం డి రబియా లతోపాటు,పూర్య ఎం.వి ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**నవతెలంగాణ-శాయంపేట**

మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు హైదరాబాద్లో నిర్వహించే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గం సమావేశానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగ వెంకటేష్ మాట్లాడుతూఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయం, జనాభ దామసిక ప్రకారంగ పంపిణీ చేయాలని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ12.3 కాకుండి ఏబిసిడిగ వర్గీకరించాలన్నారు. తరలివెళ్లిన వారిలో ఎమ్మార్పీఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్, నాయకులు మామిడి భాస్కర్, గజ్జి సదయ్య మారెపల్లి చిరంజీవి కుమ్మరి రాజయ్య, మడికొండ కుమార్, రేణిగుంట్ల నగేష్, మామిడి విజయ్ తిరుపతి మహేందర్ రమేష్ తదితరులు వెళ్లారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**నవతెలంగాణ-శాయంపేట**

మండలంలోని గట్లకానిపర్తి గ్రామానికి చెందిన వల్లుల సాహిత్య గత సంవత్సం హన్మకొండలోని ఓ ప్రైవేట్ కళాశాల భవనంపై నుండి దూకి మతి చెందింది బుధవారం గట్లకానిపర్తి గ్రామంలో సాహిత్య మొదటి సంవత్సరీకం నిర్వహించగ మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనెపల్లి రఘుపతి రెడ్డి పాల్గొని సాహిత్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం

**నవతెలంగాణ-పరకాల**



పరకాల పరిధిలో ఆర్టీసీ సేవల మెరుగు కోసం నేడు డయాల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పరకాల ఆర్టీసీ డిఎం ఎం.రవిచందర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఆర్టీసీ సేవల మెరుగు కోసం సరైన సలహాలు సూచనలు 9666919190 సెల్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. పరకాల ఆర్టీసీ డిపో పరిధిలోని ఆయా మండలాలకు సంబంధించిన ఉద్యోగులు, వ్యాపారులు,విద్యార్థులు ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సరైన సూచనలు సలహాలు అందించాలని డిఎం కోరారు.